بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **7**

సంచిక : **12**

వార్షిక చందా 575/-రూ॥

**24 మార్చి, 2022 క్రీ, శ. 20 షహబాన్ 1443 హి, ఖ. 24 అమాన్, 1401 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَوْ تَرٰۤى اِذْ وُقِفُوْا عَلَى النَّارِ فَقَالُوْا
يٰلَيْتَنَا نُرَدُّ وَلَا نُكَذِّبَ بِاٰيٰتِ رَبِّنَا
وَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿۲۸﴾ (الانعام:28)

**అనువాదం:** వారిని అగ్ని వద్ద నిలబెట్టబడినప్పుడు నీవు చూచితివే. అప్పుడు వారు '' వేము త్రిప్పి పంపబడినచో మేము మా ప్రభువు సూక్తులను నిరాకరించు వారము కాదు. వేము విశ్వాసులలోని వారమై యుందుము గదా!" అని అందురు.

**(అన్ఆమ్: 28).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**ధర్మబద్ధతలు మాత్రం రెండు విధాలుగా గలవు. ఒకటి ఆకాశ దేవదూతల కొరకు ఏర్పాటు చేయబడిన విధి ధర్మం. అనగా వారు ఎన్నడు చెడు తలపెట్టరు. మరొకటి భూమండలంపై గల మానవుని కొరకు దేవుని విధి ధర్మం.**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

అల్లాహ్ తాలాయే స్వయముగా దేవదూతల కొరకు ఆకాశంపై వేరొక వ్యవస్థను నిర్ణయించాడు. మానవుల కొరకు భూమండలంపై మరొక వ్యవస్థను ఏర్పాటు చేశాడు. అల్లాహ్ తాలా తన ఆకాశాధికారంలో దేవదూతలకు ఎలాంటి స్వయం ప్రతిపత్తిని కల్పించలేదు. వారి స్వభావంలోనే విధేయత లక్షణాన్ని చేకూర్చాడు. వారు వ్యతిరేకించలేరు. మరుపు, బలహీనతలు వంటి ఏ లోపాలు వారిని ప్రభావితం చేయలేవు. కాని మానవుని స్వభావానికి మాత్రం స్వీకరించు, తిరస్కరించు గుణాన్ని ఆపాదించాడు. ఈ స్వయం ప్రతిపత్తి పైనుండి కల్పించబడినంత మాత్రమున దుష్టమానవుని స్థిరత్వం వలన భూమండలం నుండి దేవుని రాజ్యం కనుమరుగైనదని చెప్పలేము. పైగా వివిధ విధానాలలో దేవుని రాజ్యమే నెలకొంటూ ఉంటుంది. కాని ధర్మబద్ధతలు మాత్రం రెండు విధాలుగా గలవు. ఒకటి ఆకాశ దేవదూతల కొరకు ఏర్పాటు చేయబడిన విధి ధర్మం. అనగా వారు ఎన్నడు చెడు తలపెట్టరు. మరొకటి భూమండలంపై గల మానవుని కొరకు దేవుని విధి ధర్మం. పైగా వారికి చెడును ఎంచుకొను అభీష్టమును కూడ ఆకాశం నుండి కల్పించడం జరిగింది. కాని తమకు శక్తిని ప్రసాదించమని దేవున్ని కోరుకున్నప్పుడు అనగా క్షమాపణలు వేడుకున్నప్పుడు పరిశుద్ధాత్మ సహాయ సహకారాల వలన వారి బలహీనతలు దూరమవుతాయి. ఫలితముగా దేవుని ప్రవక్తలు, సందేశహరులు కాపాడబడినట్లుగా వారు కూడ చెడు తలపెట్టు తత్వం నుండి కాపాడబడుదురు. ఒకవేళ పాపాత్ములు కూడ క్షమాపణలు కోరుకున్నచో వారి పాపాల ప్రతిఫలాల నుండి అనగా శిక్షల నుండి వారు రక్షించబడుదురు. ఇదియే వారికి చేకూరునట్టి ప్రయోజనం. ఎందుకనగా వెలుగు రావడంతో అంధాకారం దూరమవుతుంది. అదే విధముగా దేవున్ని నుండి శక్తిని వేడుకోని పాపాత్ములు అనగా, క్షమాపణలు యాచించనివారు వారి పాపాలకు శిక్షలను అనుభవించెదరు. చూడండి. నేడు ప్లేగు వ్యాధి కూడ శిక్ష రూపంలోనే భూమిపై ప్రభలుతుంది. దేవుని పట్ల దుష్టత్వం ప్రదర్శించువారు దానితో నాశనమగుదురు. అలాంటప్పుడు దేవున్ని రాజ్యం భువిపై లేదని ఎందుకు భావిస్తున్నారు. ఒకవేళ భువిపై దేవుని రాజ్యమున్నచో మరి ప్రజలెందుకు నేరాలు చేస్తున్నారనే ఆలోచనలను మీ మదిలోకి రానివ్వకండి. ఎందుకనగా నేరాలు కూడ దైవవిధి ధర్మ పరిధిలోనే ఉన్నవి. కావున ఒకవేళ ఎవరైన బాహ్యముగా ధర్మశాస్త్ర చట్టాల నుండి తమను తాము అతీతులుగా భావించుకున్నను చివరికి వారు సృష్టి ధర్మానికి అనగా దైవ విధి ధర్మానికి మాత్రం అతీతులు కారు. అలాంటప్పుడు నేరస్థుల తలలు దైవాధికార భేడీల నుండి తప్పించుకున్నాయని ఎలా చెప్పగలరు?. ఈ బ్రిటీష్ ఇండియా ప్రభుత్వంలో దొంగతనాలు, హత్యలు, వ్యభిచారం, మోసాలు, మొ॥లైన నేరాలు జరుగుతూనే ఉన్నాయి. అంతమాత్రమునే ఆంగ్లేయ ప్రభుత్వం ఈ దేశంలో లేదని మనం చెప్పగలమా?. అధికారం ఉన్నది. కాని ప్రజల జీవితాన్ని విచ్ఛిన్నం చేసే కఠిన చట్టాలు అమలు చేయకూడదని ప్రభుత్వమే నిర్ణయించుకున్నది. అలా కాకుండ ప్రభుత్వమే నేరస్థులను ఒక కారాగారంలో బంధించి నేరాలను అరికట్టుటకు ప్రయత్నించినచో ఎంతో సులభముగా ఈ నేరాలన్నింటిని అరికట్టగలదు. లేదా కఠినంగా శిక్షించినచో ఈ నేరాలన్ని కనుమరుగై పోతాయి. కావున మీరు కూడ ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈ దేశంలో మధ్యపానం ఏరులైపారుతుంది. వ్యభిచారము పెరుగుతుంది. హత్యలు, దొంగతనాలు పెరుగుచున్నవి. అంతమాత్రమున ఈ దేశంలో ...... ప్రభుత్వం లేదని అర్థం కాదుకదా?. ఒక విధముగా చూసినచో సున్నితమైన ప్రభుత్వ చట్టాల వలనే నేరాలు అధికమవుచున్నాయి. అంతేగాని ఈ దేశంలో ....... ప్రభుత్వం లేనందున కాదు. చట్టాలను కఠినం చేసి, కఠినమైన శిక్షలు విధించి నేరాల సంఖ్యను తగ్గించే పూర్తి అధికారం ప్రభుత్వానికి గలదు. కావున దేవుని రాజ్యానికి భిన్నముగా ఎలాంటి స్థాయి, సామర్థతలేని ఈ మానవ ప్రభుత్వానికే ఇన్ని అధికారాలున్నచో దేవుని ప్రభుత్వానికి మరి ఇంకెన్ని అధికారాలు, స్వయం ప్రతిపత్తులు ఉండునో ఒక్కసారి ఆలోచించండి. ఒకవేళ దేవుని చట్టాలు వెంటనే కఠినమైపోయి, వ్యభిచారులపై పిడుగులు పడి, దొంగతనాలు చేయు ప్రతి ఒక్కరి చేతులు కుళ్ళి, నశించి ఊడిపోయి, దుష్టులందరు, దైవాన్ని , అతని ధర్మాన్ని తిరస్కరించు వారందరు ప్లేగు వ్యాధికి గురై చనిపోయినచో ఈ ప్రపంచీకులందరు కేవలం ఒకే ఒక్క వారం పూర్తిగాక ముందే సత్పుర్షులు, పుణ్యాత్ములుగా మారిపోవుదురు. కావున భూమండలంలో దేవుని రాజ్యం గలదు. కాని ఆకాశ ప్రభుత్వ చట్టాల వెసులుబాటు వలన నేరస్తులు త్వరగా పట్టుబడని విధముగా స్వతంత్రమును పొందియున్నారు. అం శిక్షలు కూడ తప్పకుండా పడుతుంటాయి. భూకంపాలు వస్తుంటాయి. పిడుగులు పడుతుంటాయి. పర్వత ప్రాంతపు అడువులు మంటలు రాజేసినట్లుగా అగ్నికి ఆహుతిచెందగా కొన్ని వేల సంఖ్యల ప్రాణాలు గాలిలో కలసి పోతాయి. వడవలు మునిగిపోతుంటాయి. రైలు ప్రమాదాల వలన కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోవుదురు. తూఫాన్‌లు వచ్చును. భవనాలు కూలిపోవును. పాము కాటుకు బలి అగుదురు. అడివి మృగాలు చీల్చివేయును. అంటువ్యాధులు ప్రభలును. నేరస్థులను నామరూపాలు లేకుండా చేయుటకు దేవుని సృష్టి ధర్మం ఒకే ద్వారమును కాకుండా అనేక ద్వారములను తెరచి ఉంచినది. అయినా కూడ దేవుని రాజ్యం భువిపై లేదని ఎందుకు అంటూ ఉంటారు. నిజమేమనగా రాజ్యాధికారం ఉన్నది. నేరస్థులదరి చేతులకు భేడిలు వేసి, కాళ్ళకు గొలుసులు కట్టి ఉన్నవి. కాని దేవుని విజ్ఞత వలన, అతడు చట్టాలను సులువుగా రూపొందించినందున ఆ గొలుసులు, ఆ భేడీలు ప్రస్తుతానికి ఎలాంటి ప్రభావాన్ని చూపలేవు. కాని మానవుడు తన పద్ధతిని మార్చుకోలేకపోయినచో అవి అతనిని నరకం వరకు తీసుకవెళుతాయి. ఆ తరువాత నేరస్థుడిని మరణం, జీవనం లేనటువంటి శిక్షకు గురి చేస్తాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

(1871) హజ్రత్ అబూహురైరహ్ రజి యల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఇతర నగరాలను తనలో లీనం చేసుకొనునట్టి ఒక నగరానికి వెళ్ళమని నన్ను ఆదేశించడమైనది. ఆ నగరాన్ని యస్రబ్ అని పిలుస్తారు. ఆ నగరానికి ఉన్నటువంటి మరొక పేరు మదీనా. ఏ విధముగానైతే భట్టి ఇనుములోని మలినమును, కలితీని వేరుచేస్తుందో అదే విధముగా ఆ నగరం చెడ్డవారిని చిత్తుని తీసినట్లుగా తీసిపారవేస్తుంది.

నోట్: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: దుష్టులు మదీనాలోకి ప్రవేశించనంత వరకు మదీనా పవిత్రత అదే స్థాయిలో స్థిరముగా కొనసాగుతుందని అర్థం. తరువాత జరిగిన ఘటనలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ప్రవచనపు ప్రతి అక్షరాన్ని బలపర్చాయి. యూదులు తమ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. బాహ్య శత్రువులు ఒక కుట్రపూరిత ఉద్దేశంతో మదీనాపై దాడులు చేశారు. చివరికి వారి ద్రోహమే వారిని ఒకరి తరువాత మరొకరిగా మదీనా నుండి బహిష్కరించబడుటకు కారణమైనది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనపు రెండవ భాగం కూడ మదీనా ఇస్లాం ప్రపంచానికి రాజధానిగా నిలిచిన మరియు ఖులఫాయే రాషిదీన్‌ల శుభప్రదమైన కాలంలో గొప్ప గొప్ప విజయాలు లభించినప్పుడు పూర్తి గావించబడింది. ఇతర నగరాలను తనలో లీనం చేసుకోవడం యొక్క భావం కూడ అవి ఓడిపోతాయని చెప్పడం. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రస్తుతం హ(జత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. మదీనా చేరుకున్న తరువాత ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌ను నిర్మించాలని సంకల్పించుకున్నారు.

ఈ ప్రదేశం అడివిని తలపించు చుండెను. ఒకవైపు ఖర్జూరపు చెట్లు ఉండగా మరోవైపు పాడుబడిన కట్టడాలు ఉన్నవి. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రదేశాన్ని మస్జిద్ కొరకు మరియు తమ గృహాల కొరకు సుముఖతను చూపెను. 10 దీనారులకు ( ఆ కాలంలో ఆ ప్రదేశానికి ఎంతైతే విలువ ఉండేదో అంత మొత్తాన్ని హుజూర్ (స) చెల్లించారు) మొత్తానికి 10 దీనారులకు ఆ ప్రదేశాన్ని కొనుగోలు చేశారు. ఆ ప్రదేశాన్ని చదును చేసి, చెట్లను నరికివేశారు. ఆపై మస్జిద్ నబ్వీ నిర్మాణాన్ని ప్రారంభించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నిర్మాణ క్రమంలో ఒక రాయిని అమర్చి హ(జత్ అబూబకర్ రజిను పిలిచి నీవు కూడ ఒక రాయిని నా రాయి ప్రక్కన అమర్చమని సూచించారు. ఆ తరువాత హుజూర్ (స) హ(జత్ ఉమర్ రజిను పిలిచి నీవు ఒక రాయిని హ(జత్ అబూబకర్ రజి రాయి ప్రక్కన అమర్చమని సూచించారు. ఆ తరువాత హుజూర్ (స) హ(జత్ ఉస్మాన్ రజి పిలిచి నీవు ఒక రాయిని హ(జత్ ఉమర్ రజి రాయి ప్రక్కన అమర్చమని సూచించారు.

బదర్ యుద్ధం కోసం బయలుదేరుచున్న సమయంలో అనుచరుల వద్ద 70 ఒంటెలు ఉండెను. అందుకే అనుచరులు ఒక్కొక్క ఒంటెపై ముగ్గురు ముగ్గురు అనుచరులు వంతుల వారిగా ప్రయాణించేవారు. హ(జత్ అబూబకర్ రజి హ(జత్ ఉమర్ రజి హ(జత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలు కూడ వంతుల వారిగా ప్రయాణించారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: బదర్ యుద్ధం రోజున హుజూర్ (స) ఒక గుడారంలో ఉన్నారు. అల్లాహుమ్మ ఇన్ని ఇన్‌షుదుక అహదుక వవఅదక అల్లాహుమ్మా ఇన్‌షిఇత లం తుఅబద్ బఅదల్ యౌమి అనగా ఓ నా అల్లాహ్! నేను నీ వాగ్దానములు, నీ అధికారముల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఓ నా సంరక్షకుడా! ఒకవేళ నీవే ముసల్మానులను నాశనం చేసినచో ఈ రోజు తరువాత నిన్ను ఆరాధించేవారు ఎవరు ఉండరు. అని దుఆ చేస్తున్నారు.

' ఖుర్‌ఆన్ షరీఫ్‌లో పదే పదే అవిశ్వాసులపై ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విజయం లభిస్తుందని తెల్పు వాగ్దానాలు గలవు. కాని ఇస్లాం యొక్క మొదటి యుద్ధమైన బదర్ యుద్ధం ప్రారంభం కాగానే ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం రోదించడం, దుఆలు చేయడం ప్రారంభించారు.

హుజూర్ (స) చాలా ఉద్వేగంతో ఇలా అన్నారు. ఒకవేళ ఖురైష్‌లు మదీనాపై దాడి చేసినచో దేవుని ప్రమాణం! మనం వారితో యుద్ధం చేసి వారికి వారి దాడుల ప్రతీకారాన్ని చూపించెదము. మొత్తానికి వారిని వెంబడించుటకు వెళ్ళిన సైన్యం ఖురైష్‌ల సైన్యం మక్కా వైపుకే వెళ్ళుచున్నదనే సమాచారంతో త్వరగానే తిరిగి వచ్చారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ(జత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 జనవరి 2022, (21 సులహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ـ

ప్రస్తుతం హ(జత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. మదీనా చేరుకున్న తరువాత ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌ను నిర్మించాలని సంకల్పించుకున్నారు. ఈ అంశంను గూర్చియే సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: మదీనాలో స్థిరపడిన తరువాత చేపట్టిన మొదటి కార్యక్రమము మస్జిద్ నబ్వీని నిర్మించడం. ఏ ప్రదేశంలోనైతే హుజూర్ (స) ఒంటె వచ్చి కూర్చున్నదో ఆ ప్రదేశం సొహెల్ మరియు సుహైల్ అనబడే ఇద్దరు ముసల్మాను బాలలది. దానిని హ(జత్ అసద్ బిన్ జురారహ్ రజి పర్యవేక్షిస్తుండేవారు. ఈ ప్రదేశం అడివిని తలపించు చుండెను. ఒకవైపు ఖర్జూరపు చెట్లు ఉండగా మరోవైపు పాడుబడిన కట్టడాలు ఉన్నవి. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రదేశాన్ని మస్జిద్ కొరకు మరియు తమ గృహాల కొరకు సుముఖతను చూపెను. 10 దీనారులకు ( ఆ కాలంలో ఆ ప్రదేశానికి ఎంతైతే విలువ ఉండేదో అంత మొత్తాన్ని హుజూర్ (స) చెల్లించారు) మొత్తానికి 10 దీనారులకు ఆ ప్రదేశాన్ని కొనుగోలు చేశారు. ఆ ప్రదేశాన్ని చదును చేసి, చెట్లను నరికివేశారు. ఆపై మస్జిద్ నబ్వీ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా దుఆలు చేస్తూ శంకుస్థాపన చేశారు. ఖుబా మస్జిద్ కోసం పని చేసినట్లుగానే అనుచరులు మేస్త్రీలుగా, కూలీలుగా పనులు చేశారు. అప్పుడప్పుడు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఆ పనులలో పాల్గొనేవారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 269)

ఇక్కడ పేర్కొన్నట్లుగా మస్జిద్ కోసం మరియు గృహ సముదాయాల కోసం ఆ ప్రదేశాన్ని ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం 10 దీనారులకు కొనుగోలు చేశారు. ఈ నగదును హ(జత్ అబూబకర్ రజి తన వద్ద నుండి చెల్లించారని కొన్ని కథనాలలో గలదు. (అల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 1, పుట 316, బినాల్ మస్జిదునబవియ్యి, ప్రచురణ మక్తబతుల్ ఇస్లామీ 2004)

మస్జిద్ నిర్మాణంను గూర్చిన మిక్కిలి వివరాలు ఇలా గలవు. నిర్మాణం ప్రారంభిస్తున్న సమయంలో ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తమ స్వహస్తాలతో ఒక ఇటుకను అమర్చారు. ఆ తరువాత హ(జత్ అబూబకర్ రజిను హుజూర్ (స) పిలవగా వారు రజి హుజూర్ (స) ఇటుక ప్రక్కన తాము కూడ ఒక ఇటుకను అమర్చినారు. ఆ తరువాత హ(జత్ ఉమర్ రజిను పిలువగా వారు రజి కూడ తమ ఇటుకను హ(జత్ అబూబకర్ రజి ఇటుక ప్రక్కన అమర్చినారు. ఆ తరువాత హ(జత్ ఉస్మాన్ రజి వచ్చి హ(జత్ ఉమర్ రజి ఇటుక ప్రక్కన తమ ఇటుకను అమర్చినారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నిర్మాణ క్రమంలో ఒక రాయిని అమర్చి హ(జత్ అబూబకర్ రజిను పిలిచి నీవు కూడ ఒక రాయిని నా రాయి ప్రక్కన అమర్చమని సూచించారు. ఆ తరువాత హుజూర్ (స) హ(జత్ ఉమర్ రజిను పిలిచి నీవు ఒక రాయిని హ(జత్ అబూబకర్ రజి రాయి ప్రక్కన అమర్చమని సూచించారు. ఆ తరువాత హుజూర్ (స) హ(జత్ ఉస్మాన్ రజి పిలిచి నీవు ఒక రాయిని హ(జత్ ఉమర్ రజి రాయి ప్రక్కన అమర్చమని సూచించారు. (సీరతుల్ హలబియ్యత్ సంపుటి 2, బాబ్ అల్ హి(జత్, పుట 90, పుట దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మొహ(రం హి(జి 7వ సంవత్సరంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధం నుండి విజేయుడిగా తిరిగి వచ్చిన తరువాత హుజూర్ (స) మస్జిద్–ఏ–నబ్వీని విస్తరించడం కోసం మరల మస్జిద్ నిర్మాణ కార్యక్రమమును చేపట్టారు. ఈ సారి కూడ హుజూర్ (స) అనుచరులు రజియల్లాహ్ అన్‌హుమాలతో పాటు కలసి మస్జిద్ నిర్మాణ కార్యక్రమములో పాల్గొన్నారు. (జుస్తజూయే మదీనా, పుట 446, ఓరియంటల్ పబ్లికేషన్స్ పాకిస్తాన్)

ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఇళ్ళ నిర్మాణం కోసం భూములను పంచుతున్న తరుణంలో హ(జత్ అబూబకర్ రజికు మస్జిద్‌కు ప్రక్కనే భూమిని కేటాయించారు.

(అత్తబ్ఖాతుల్ కు(బ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 93, అబూబకర్ సిద్దీఖ్ వ మిన్ బనీ తైమీమ్ బిన్ కఅబ్, దారుల్ అహ్‌యా అత్తారసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

హ(జత్ అబూబకర్ రజి సోదరత్వంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జత్ అబూబకర్ రజిక

మరియు హజ్రత్ ఖారిజ బిన్ జైద్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. (అల్ అసాబ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 190, ఖారిజ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005)

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 93, అబూబకర్ సిద్దీఖ్ వ మిన్ బనీ తైమిమ్ బిన్ మర్రతు బిన్ కఅబ్. దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బెహ్రూత్ 1996)

హజ్రత్ ఉమర్ రజితో సోదరత్వం మక్కాలో నిర్వహించడం జరిగింది. దీనిని గూర్చిన కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజితో ఏర్పర్చిన సోదరత్వంను గూర్చిన కథనములో ఈ సోదరత్వం మక్కాలో ఏర్పర్చినట్లు గలదు. ఈ విషయాన్ని అల్లామా ఇబ్నే అస్కర్ ఈ విధముగా పేర్కొన్నారు. మక్కాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత గత సోదరత్వములన్నింటిని రద్దు చేశారు. కేవలం ఇరువురిసోదరత్వమునే మాత్రమే కొనసాగించారు. ఒకటి హుజూర్ (స) మరియు హజ్రత్ అలీ రజిల మధ్య ఏర్పర్చుకున్న సోదరత్వం మరియు హజ్రత్ హంజా రజి మరియు హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిల మధ్య ఏర్పర్చిన సోదరత్వం.

(తారీఖే దిమిష్కస్ అల్‌కబీర్, లి ఇబ్నే అసాకిర్, సంపుటి 16, భాగం 32 ,పుట 63, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ బిన్ ఖహాఫా, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బేహ్రూత్ 2001)

ఈ సోదరత్వం ఎప్పుడు ఏర్పడింది?. అని చూసినచో దీనిని గూర్చి చరిత్రలో ఈ విధముగా పేర్కొనబడింది. సోదరత్వంలు రెండు సార్లు ఏర్పర్చినారు. సహి బుఖారికి చెందిన విశ్లేషణ అల్లామా ఖస్తలానీ ఇలా పేర్కొన్నారు. సోదరత్వంలు రెండు సార్లు ఏర్పర్చడం జరిగింది. మొదటి సారి ప్రస్థానం కంటే ముందు మక్కాలో ముసల్మానుల మధ్య ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల మధ్య, హజ్రత్ హంజా రజి మరియు హజ్రత్ జైద్ బిన్ హారిసా రజిల మధ్య, హజ్రత్ ఉస్మాన్ రజి మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిల మధ్య, హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజిల మధ్య, హజ్రత్ అలీ రజి మరియు హుజూర్ (స)ల మధ్య సోదరత్వంలను ఏర్పర్చడం జరిగింది. ఆ తరువాత కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత ముహాజిర్లు మరియు అన్సార్‌ల మధ్య హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇంటిలో ఈ సోదరత్వంలను ఏర్పాటు చేశారు.ఇబ్నే సఅద్ ఇలా తెలిపారు. హుజూర్ (స) 100 మంది అనుచరుల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. అనగా 50 మంది ముహాజిర్ అనుచరులు 50 మంది అన్సార్ అనుచరుల మధ్య.

(ఇర్షాదుస్సారి షరఅ సహి బుఖారి, భాగం 7, పుట133, హదీస్ సంఖ్య 3937, దారుల్ ఫికర్ 2010)

బదర్ యుద్ధం మరియు హజ్రత్ అబూబకర్ రజిను గూర్చిన ప్రస్తావన ఈ విధముగా గలదు. బదర్ యుద్ధం హిజ్రి 2వ సంవత్సరం, రమజాన్ మాసం అనగా మార్చి 623వ సం॥లో జరిగింది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 349)

బదర్ యుద్ధం కోసం బయలుదేరుచున్న సమయంలో అనుచరుల వద్ద 70 ఒంటెలు ఉండెను. అందుకే అనుచరులు ఒక్కొక్క ఒంటెపై ముగ్గురు ముగ్గురు అనుచరులు వంతుల వారిగా ప్రయాణించేవారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలు కూడ వంతుల వారిగా ప్రయాణించారు. (సీరతుల్ హల్బియా బాబ్ జికర్ ముఘాజియా సంపుటి 2, పుట 204, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

బదర్ యుద్ధం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరు ఆంశంను గూర్చిన ప్రస్తావన ఈ విధముగా గలదు. సిరియా నుండి వస్తున్న అబూసుఫ్యాన్ యొక్క వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి సిరియా వైపు బయలుదేరినారు. ముసల్మానుల బృందం జఫిరాన్ లోయకు చేరుకోగా, ఈ లోయ మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి సఫ్రా లోయకు సమీపంలో గలదు. ఖురైష్‌లు తమ వ్యాపార బృందాన్ని కాపాడుకోవడానికి బయలు దేరిన సమచారం హుజూర్ (స)కు తెలిసింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల అభిప్రాయాలను సేకరించడం ప్రారంభించారు. మక్కా నుండి ఒక సైన్యం చాల వేగంగా తమ వారిని కాపాడుకోవడం కోసం వస్తుంది. కావున ఇప్పుడు మనం ఏమి చేద్దాం?, సైన్యాని కాకుండా వ్యాపార బృందాన్నే అడ్డుకోవడానికి ఇష్టపడుచున్నారా? అని అడిగారు. అందుకు వారు ఎందుకు ఇష్టపడము అని సమాధానం ఇచ్చారు. అనగా ఒక వర్గం వారు మేము శత్రువులకు భిన్నముగా వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికే ఎక్కువ ఇష్టపడుతాము అని సమాధానం ఇచ్చారు. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. మీరు ముందుగానే మాకు యుద్ధంను గూర్చి ఎందుకు చెప్పలేదు. మీరు చెప్పినచో మేము సిద్దమై వచ్చేవారము కదా!, మేము కేవలం వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికే బయలు దేరాము కదా! అని అన్నారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఓ రసూలుల్లాహ్! మీరు వ్యాపార బృందాన్ని అడ్డుకోవడమే సమంజసం. కావున మీరు శత్రువులను వదిలి వేయండి అని అభిప్రాయాన్ని తెలిపారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము కోపంతో ఎర్రగా మారిపోయింది. హజ్రత్ అబూఅయ్యూబ్ రజి ఇలా తెలిపారు: ఈ క్రింది సూక్తి కూడ ఈ కారణం చేతనే అవతరించినది. అదేమనగా కమా అఖ్‌రజక రబ్బుక మిమ్ బైతిక బిల్ హఖ్ఖి వ ఇన్న ఫరీఖన్ మ్మినల్ మూమినీన ల కారిహూన్ (అన్‌ఫాల్:6) ఏ విధముగానైతే నీ సంరక్షకుడు నిన్ను న్యాయబద్ధతతో నిన్ను నీ ఇంటి నుండి తీసుకవచ్చాడో అట్టి చర్యను విశ్వాసులలోని ఒక వర్గీయులు ఖచ్చితముగా అయిష్టతను వ్యక్తపరిచారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి నిలబడి ఎంతో గొప్పగా ప్రసంగించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి కూడ నిలబడి ఎంతో గొప్పగా ప్రసంగించారు. ఆ తరువాత హజ్రత్ మిఖ్దాద్ రజి నిలబడి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తాలా మిమ్ములను ఎవరి వైపు వెళ్ళమని ఆదేశించాడో వారివైపుకే బయలు దేరండి. మేము నిశ్చయముగా మీకు తోడుగానే ఉన్నాము. దేవుని ప్రమాణం! బనీ ఇస్రాయిల్ వారు మూసా (అ) కు సమాధానం ఇచ్చినట్లు ఫజ్‌హబ్ అంత వ రబ్బుక ఫఖాతిల ఇన్నా హాహునా ఖాయిదూన్ (మాయిదా:25) నిశ్చయముగా నీవు నీ దేవుడు ఇరువురు వెళ్ళి యుద్ధం చేయండి! మేము ఇక్కడే కూర్చొని ఉంటాము అని మేము మీకు సమాధానంను ఇవ్వము. వారు ఇలా అన్నారు. మాలో ప్రాణాలు ఉన్నంత వరకు మేము ఖచ్చితముగా మీతో కలసి యుద్ధం చేస్తాము. మిమ్ములను దైవ ప్రవక్త సత్యముతో అవతరింపజేసిన అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ మీరు మమ్ములను బర్ఖుల్ ఘుమాద్ కూడ తీసుకవెళ్ళ దలచినను మేము ఖడ్గాలతో యుద్ధం చేస్తూనే అక్కడికి కూడ చేరుకుంటాము.

బర్ఖుల్ ఘుమాద్ మక్కా నుండి 5 రోజుల ప్రయాణ దూరంలో ఉన్నటు వంటి ఒక సముద్రతీరపు నగరం. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి ఇలా తెలిపారు: ఆ సమయంలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును చూడగా హుజూర్ (స) ముఖము కాంతులీను చుండెను. హుజూర్ (స) ఆ అభిప్రాయానికి చాలా హర్షమును వ్యక్తపరిచారు. (సీరతుల్ హల్బియ, బాబ్ జికర్ ముఘాజియా, సంపుటి 2, పుట 205-206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 475, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జఫిరాన్ నుండి ముందుకు బయలు దేరి బదర్ సమీపంలో బస చేశారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఒకరు ఒంటెలపై స్వారి చేస్తూ ఇంకా ముందుకు వెళ్ళారు. ఇబ్నే హష్షామ్ మేరకు ఆ అనుచరుడు హజ్రత్ అబూబకర్ రజి. మరొక కథనములో హజ్రత్ అబూబకర్ రజికు బదులుగా హజ్రత్ ఖతాద బిన్ నుఅమాన్ రజి లేదా హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి అని పేర్కొనడం జరిగింది. అలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణిస్తూ అరబ్‌కు చెందిన ఒక వృద్ధుడి వద్దకు చేరుకోని అతని నుండి ఖురైష్‌లను గూర్చి మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) అనుచరులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనగా వారిని గూర్చిన ఏ సమాచారమైన ఉన్నదా? అని అడిగారు. (సీరతుల్ హల్బియతు లి ఇబ్నే హష్షామ్, పుట 421, ఘజ్వతు బదరుల్ కుబ్రా, జికర్ రసూలు (స) వ అబూబకర్ యతఅరఫాని అఖ్బర ఖురైషి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)(సీరతుల్ హల్బియతు, సంపుటి 2, పుట 207, జికర్ ముఘాజియా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

బదర్ మైదానంలో యుద్ధానికి సిద్ధమైనప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేద తీరుటకు ఒక నీడను ఏర్పాటు చేశారు. దానిని ఏర్పాటు చేయు అంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడియున్నది. " ఔస్ నాయకుడైన సఅద్ బిన్ ముఆజ్ సలహా మేరకు అనుచరులు యుద్ధ మైదానంలో ఒకవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక గుడారంను ఏర్పాటు చేశారు. సఅద్ రజి హుజూర్ (స) ఒంటెను ఆ గుడారం వద్ద కట్టివేసి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మీరు ఈ గుడారంలో ఉండండి. మేము అల్లాహ్ పేరుతో శత్రువులతో పోరాడుతాము. ..... సఅద్ రజి మరియు కొందరు అన్సార్‌కు చెందిన

అనుచరులు ఆ గుడారం చుట్టు కాపల కోసం నిలబడియున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి ఇరువురు ఆ గుడారం లోనే రాత్రి గడిపారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి ఆ గుడారంలో ఖడ్గమును చేతపట్టుకొని హుజూర్ (స)కు కాపాల దారుడిగా నిలబడి ఉన్నారు. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రియంతయు దేవుని సన్నిధిలో దుఆలు చేస్తూ గడిపారు. మరల ఇలా లిఖించబడి గలదు. సైన్యం మొత్తంలో కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే రాత్రియంతయు మేలుకొని ఉన్నారు. మిగిలిన వారందరు వంతుల వారిగా నిద్రపోయారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 357, (సబీలుల్ హుదా సంపుటి 11, పుట 398, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి వీరత్వంను గూర్చి హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు: వారు అనగా హజ్రత్ అలీ రజి అనుచరులలో అందరి కంటే ధైర్యవంతులు ఎవరు? అని అడిగారు. అందుకు అనుచరులు మీరే అనగా హజ్రత్ అలీ రజి అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. ప్రజలందరిలో ఎక్కువ ధైర్యవంతులు హజ్రత్ అబూబకర్ రజిగారు. బదర్ యుద్ధం రోజున మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఒక గుడారంను ఏర్పాటు చేశాము. ఆపై అన్యారాధులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరకుండా అడ్డుకోవడానికి ఎవరు కాపలాగా ఉంటారు? అని అడుగగా, అల్లాహ్ ప్రమాణం! మాలో ఎవరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు త్వరగా వెళ్ళలేదు. కాని హజ్రత్ అబూబకర్ రజి వెంటనే ఖడ్గమును చేత పట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలగడ దిక్కున కాపలాగా నిలబడ్డారు. అలా హజ్రత్ అబూబకర్ రజిను ఎదురించకుండా ఏ అన్యారాధుడు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరలేదు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 214, బాబ్ జికర్ ముఘాజియ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

ఈ అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఈ విధముగా తెలిపారు." హజ్రత్ అలీ రజి ఒకసారి అనుచరు లందరిలో ఎక్కువ వీరులు, ధైర్యవంతులు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు అని తెలిపారు. ఆపై మరల ఇలా తెలిపారు: బదర్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వేరుగా ఒక గుడారంను ఏర్పాటు చేశాము. ఆ సమయంలో ఈ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాపలా దారుడిగా ఎవరికి బాధ్యతలను అప్పగించాలి? అని ఆలోచిస్తున్నాము. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు వెంటనే ఖడ్గమును చేతపట్టుకొని నిలబడ్డారు. వారు ఆ భయానక స్థితిలో ఎంతో ధైర్యమును, సాహసమును ప్రదర్శిస్తూ హుజూర్ (స)ను రక్షించు బాధ్యతలను నిర్వహించారు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 7, పుట 364-365)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: బదర్ యుద్ధం రోజున హుజూర్ (స) ఒక గుడారంలో ఉన్నారు. అల్లాహుమ్మ ఇన్ని ఇన్షుదుక అహదుక వవఅదక అల్లాహుమ్మా ఇన్షిఇత లం తుఅబద్ బఅదల్ యౌమి అనగా ఓ నా అల్లాహ్! నేను నీ వాగ్దానములు, నీ అధికారముల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఓ నా సంరక్షకుడా! ఒకవేళ నీవే ముసల్మానులను నాశనం చేసినచో ఈ రోజు తరువాత నిన్ను ఆరాధించేవారు ఎవరు ఉండరు. అని దుఆ చేస్తున్నారు. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) చేతిని పట్టుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ! చాలు ఇక ఆపండి!. మీరు మీ దేవున్ని చాలా దుఆలను యాచించారు. పైగా మీరు కవచాన్ని ధరించి ఉన్నారు. ఇకనైన మీరు ఈ గుడారం నుండి బయటికి రండి అని అన్నారు. ఆ సమయంలో కూడ హుజూర్ (స) ఈ దుఆను చదివారు. సయుజముల్ జము వయువల్లూన ద్దుబుర బలిస్సాఅతు మౌఇదు హుం వస్సఅతు అద్‌హా వ అమర్రు (ఖమర్:46-47) అతి త్వరలో వీరందరు ఓడిపోతారు. వెనుదిరిగి పోతారు. ఈ సమయాన్ని గూర్చి భయపెట్టడం జరిగింది. ఈ సమయం చాలా కఠినమైనది. చాలా భయంకరమైనది.

(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సీర్, బాబ్ మా ఖీల ఫి దర్ఇ న్నబియు సల్లల్లాహు అలైహి వసల్లమ వల్ ఖమీసు ఫిల్ హర్బ్, హదీస్ 2915)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి నన్ను ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు. బదర్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విగ్రహారాధులను చూశారు. వారు 1000 మంది ఉన్నారు. మరొవైపు హుజూర్ (స) అనుచరులు 329 మంది ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖిబ్లా వైపు తమ ముఖమును త్రిప్పారు. ఆ తరువాత తమ రెండు చేతులను ఎత్తినారు. తన దైవాన్ని గట్టిగట్టిగా ఇలా వేడుకున్నారు. అల్లహుమ్మ అన్జిజ్ లి మా వ అత్తని అల్లాహుమ్మ ఆతి మా వఅత్తనిఅల్లాహుమ్మ ఇన్ తుహ్‌లిక హాజిహిల్ హిసాబత మిన్ అహ్‌లిల్ ఇస్లామి లా తుబద్ ఫిల్ అర్జి. అనగా ఓ అల్లాహ్! నీవు నాతో చేసిన వాగ్దానమును పూర్తి చేసి చూపుము. ఓ అల్లాహ్! నీవు నాతో చేసిన వాగ్దానమును అనుసరించి నాకు అనుగ్రహించుము. ఓ అల్లాహ్! ఒకవేళ నీవు ముసల్మానుల ఈ సమూహాన్ని నాశనం చేసినచో ఈ భూమండలంపై నిన్ను ఆరాధించువారే ఉండరు. ఖిబ్లా వైపు ముఖము త్రిపుకొని, రెండు చేతులను పైకి ఎత్తి గట్టిగట్టిగా నిరంతరంగా ఈ దుఆలు చేస్తున్నారు. ఫలితముగా హుజూర్ (స) దుప్పటి హుజూర్ (స) భుజాల నుండి క్రిందికి జారిపోయింది. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) వద్దకు వచ్చారు. హుజూర్ (స) దుప్పటిని తీసుకొని హుజూర్ (స) భుజాలపై కప్పినారు. ఆ తరువాత వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకాల నిలబడి ఇలా విన్నవించుకున్నారు. ఓ దైవ ప్రవక్త(స)! మీరు ఆవేధనతో మీ దేవుని సన్నిదిలో చేసిన మీ దుఆలు చాలును. అతడు మీతో చేసిన వాగ్దానాలన్నింటిని పూర్తిగా నెరవేర్చును అని అన్నారు. అప్పుడు అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేశాడు. ఇజ్ తస్‌తఘీసూన రబ్బుకుం ఫస్‌తజాబ లకుం ఇన్ని ముమిద్దు బిఅలఫి మ్మినల్ మలాఇకతి ముర్దిఫీన (అన్ఫాల్: 10) గుర్తుంచుకొనుము. నీవు నీ దేవుని ముందు ప్రాధేయపడుచున్నప్పుడు నేను తప్పకుండా 1000 మందితో కూడిన దేవదూతల వరుసలతో నీకు సహాయంను అందిస్తాను అనే వాగ్దానంను చేస్తూ అతడు నీ దుఆలను స్వీకరించాడు. అల్లాహ్ తాలా అలా హుజూర్ (స)కు దైవదూతలతో సహాయాన్ని అందించాడు.

(సహి ముస్లిం, కితాబుల్ జిహాద్ వస్సీర్, బాబ్ అల్ మదదు బిల్‌మలాఇకతు ఫి ఘజ్వతు బదర్ వ అబాహితుల్‌ఘనాఇమ్, హదీస్ సంఖ్య 4588)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి బదర్ ఘటనను గూర్చి వివరణాత్మకముగా వివరిస్తూ ఇలా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. అన్యారాధుల సైన్యంలో కొందరు తమ ఇష్టపూర్తిగా యుద్ధానికి రావడం లేదు. ఖురైష్ నాయకుల ఒత్తిడి వలన వారు పాల్గొంటున్నారు. నిజానికి చూసినచో వారి మనస్సులో మన పట్ల ఎలాంటి వ్యతిరేకత లేదు. అదే విధముగా మక్కాలో మనం కష్టాలలో ఉన్నప్పుడు ఎంతో ఆప్యాయతతో మనకు సహాయంను అందించిన వారు కూడ ఈ సైన్యంలో ఉన్నారు. వారి ఉపకారానికి ప్రతి ఉపకారం చేయవలసిన బాధ్యత మనపై ఉన్నది. అలాంటి వారిపై ఏ ముసల్మానుడైన ఆధిక్యతను సాధించినచో వారికి ఎలాంటి నష్టాన్ని కల్గించకుము. ఆపై హుజూర్ (స) ప్రత్యేకించి మొదటి సారి ప్రమాణం చేసి హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రెండవ సారి ప్రమాణం చేసి అబుల్ బఖ్తరి పేర్లను ఉచ్చరించారు. వారి హత్య చేయకూడదని ఆదేశించారు. కాని పరిస్థితులు ఎలా నెలకొన్నాయి అనగా అబుల్ బఖ్తరి ప్రాణాలు నిలబడలేక పోయాయి. అతనిని హత్య చేయకూడదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు చెప్పిన విషయం కూడ వారికి తెలిసిపోయింది. " అనుచరులకు ఈ విషయాన్ని చెప్పిన తరువాత "..... హుజూర్ (స) మరల గుడారంలోకి వెళ్ళి దుఆలు చేస్తూ నిమగ్నమైపోయారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ హుజూర్ (స) ప్రక్కనే ఉన్నారు. గుడారం చుట్టు ప్రక్కల సఅద్ బిన్ ముఆజ్ రజి ఆధ్వర్యంలో కొంత మంది అన్సార్‌లు కాపల కూడ ఉన్నారు. కొద్ది సమయం తరువాత మైదానంలో ఒక్కసారిగా పెద్ద పెద్దగా అరుపులు వినిపించాయి. ఖురైష్‌ల సైన్యం దాడి చేసినట్లుగా గుర్తించడం జరిగింది. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సన్నిధిలో ఎంతో దు:ఖముతో చేతులు చాపి దుఆ చేశారు. ఎంతో దగ్గ స్వరంతో ఈ విధముగా దుఆ చేశారు. అల్లాహుమ్మ ఇన్ని అన్షుదక అహ్‌దక వ వఅదక అల్లాహుమ్మ ఇన్ తుహ్‌లిక హాజిఇల్ హిసాబత మిన్ అహ్‌లిల్ ఇస్లామి లా తుఅబద ఫిల్ అర్జి అనగా ఓ అల్లాహ్! నీవు చేసిన వాగ్దానాలను పూర్తి చేయుము, ఓ నా యజమాని! ఒకవేళ నేడు ఈ మైదానంలో ముసల్మానుల సమాజం నాశనమైనచో ఈ ప్రపంచంలో నిన్ను ఆరాధించేవారు మరెవ్వరు ఉండరు. ఆ సమయంలో హుజూర్ (స) ఎంత దు:ఖముతో దుఆలు చేశారనగా, అప్పుడప్పుడు హుజూర్ (స) సజ్దాలు చేసేవారు, అప్పుడప్పుడు నిలబడి దుఆలు చేసేవారు. ఆ సమయంలో హుజూర్ (స) దుప్పటి హుజూర్ (స) భుజాలపై నుండి పడిపోయేది. హజ్రత్ అబూబకర్ రజి దానిని తీసి హుజూర్(స)పై కప్పేవారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: నేను యుద్ధం చేస్తుండగా ఒక్కసారిగా నాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చిన చింతన కల్గింది. అందువలన నేను వారిని చూడడానికి ఎప్పుడు గుడారానికి వెళ్ళిన కూడ హుజూర్ (స) సజ్దాలో బాధతప్తతో దుఆలు చేస్తూ ఉండేవారు. ఆ సమయంలో నేను హుజూర్ (స) నోటి నుండి యా హయ్యు యా ఖయ్యూము, యా హయ్యు యా ఖయ్యూమ్ అనగా ఓ నా సజీవ దైవమా! నా జీవితాన్ని ప్రసాదించు దైవమా!

అనే దుఆ పదాలు వినిపించేవి. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) ఈ స్థితిని చూసి చాలా ఆందోళన చెందసాగారు. అప్పుడప్పుడు తనను తాను నిగ్రహించుకోలేక ఓ దైవ ప్రవక్తా! మా తల్లిదండ్రులు మీ కోసం అంకితం అగుదురు గాకా!. మీరు భయపడకండి. అల్లాహ్ తాలా తప్పకుండా తన వాగ్దానాలను నెరవేర్చుతాడు అని విన్నవించుకునేవారు. కాని ఈ సత్య సామేతను అనుసరించి అనగా హర్ ఎక్ ఆరిఫ్ తరాసత్ తర్‌సాం అనగా ప్రతి ఒక్కరు ఎంత దైవ జ్ఞానాన్ని కల్గి ఉంటారో అంతే భయపడుతుంటారు ప్రకారం హుజూర్ (స) నిరంతరంగా దుఆలు మరియు దు:ఖభరితమైన అభ్యర్థనలలోనే నిమగ్నమై ఉండేవారు. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 360-361)

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు: " బదర్ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా బహిర్గతమైన అద్భుతం అవగాహన తత్వం గల వారి కన్నులకు ఒక నిదర్శనమే అవుతుంది. అల్లాహ్ తాలా పట్ల వారి మనస్సులో ఎంతటి భయభక్తులు ఉన్నాయో కూడ దీని ద్వారా అర్థమవుతుంది. బదర్ యుద్ధ సమయంలో శత్రువులను ఎదుర్కొనుటకు హుజూర్ (స) తమ విరోచితులైన అనుచరులను తీసుకొని మైదానంలో నిలబడుతారు. దైవ సహాయ సహకారాలు కూడ వెలువడుచున్నాయి. అవిశ్వాసులు తమ పాదాలకు పట్టు లభించడం కోసం గట్టి నేలను ఎంచుకున్నారు. మరోవైపు ముసల్మానులకు విశాలమైన ఇసుక నేల లభించింది. కాని అల్లాహ్ తాలా వర్షాన్ని కురిపించి శత్రువుల స్థవరాలలో బురదను నింపాడు. ముసల్మానుల ఇసుక నేలను గట్టిగా చేశాడు. ఇలాగే అనేక దైవ సహాయ సహకారములు అందసాగాయి. ఇవన్ని లభిస్తున్న కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో దైవ భీతి ఎంతగా ఉండేదనగా, అన్ని వాగ్దానాలు, సంకేతాలు ఉన్నప్పటికి దేవుని స్వలంభుత్వాన్ని తలచుకొని భయపడేవారు. నిస్సహాయుడిగా దేవుని సన్నిధిలో ముసల్మానులకు విజయాన్ని ప్రసాదించమని దుఆలు చేస్తుండేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు: ... దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధంలో గుండ్రని గుడారంలో కూర్చొని ఇలా దుఆలు చేసేవారు. ఓ అల్లాహ్! నేను నీకు నీ వాగ్దానాలు, ప్రమాణాలను గుర్తుకు చేస్తున్నాను. వారికి సహాయం చేయమని ప్రార్థిస్తున్నాను. ఓ నా సంరక్షకుడా! ఒకవేళ నీవే (ముసల్మానుల) వినాశనాన్ని కోరుకున్నచో నేటి తరువాత నిన్ను ఆరాధించు వారు ఈ భూమండలంపై ఎవరు ఉండరు.

ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) చేతిని పట్టుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఆగండి. మీరు దేవునితో దుఆలు చేయడంలో హద్దులు దాటిపోయారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో కవచాన్ని ధరించి ఉన్నారు. హుజూర్ గుడారం నుండి బయటికి వచ్చారు. ఆపై ఇలా అన్నారు. త్వరలోనే శత్రువులకు ఓటమి లభించును. వారు వెను దిరిగిపారిపోతారు. ఇది వారికి పరీక్ష సమయం. ఈ సమయం వారికి చాలా భయంకరముగా, కఠినతరముగా ఉంటుంది. అల్లాహ్ అల్లాహ్ ఎంతటి దైవభీతి. వాగ్దానాలు ఉన్నాకూడ దేవుడు స్వలంభువుడని భయపడేవారు. పైగా నమ్మకం కూడ చాలా పటిష్టముగానే ఉండేది. అందుకే హజ్రత్ అబూబకర్ రజి విన్నవించుకోగానే నేను భయపడడం లేదు. శత్రువులు ఓడిపోతారు, అవమానించబడుతారు, నాశనమైపోతారు అని దేవుడు నాకు ముందే తెలిపినాడు. అవిశ్వాసుల నాయకులు ఇక్కడే చంపబడుతారు అని ఎంతో గట్టిగా సమాధానం ఇచ్చారు. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 466-467)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఖుర్‌ఆన్ షరీఫ్‌లో పదే పదే అవిశ్వాసులపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విజయం లభిస్తుందని తెల్పు వాగ్దానాలు గలవు. కాని ఇస్లాం యొక్క మొదటి యుద్ధమైన బదర్ యుద్ధం ప్రారంభం కాగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రోదించడం, దుఆలు చేయడం ప్రారంభించారు. దుఆలు చేస్తూ చేస్తూ ఉండగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి ఈ పదాలు కూడ వెలువడ్డాయి. అల్లాహుమ్మ ఇన్ అహ్‌లక్త హాజిహిల్ హిసాబత ఫలన్ తుఉబద ఫల్ అర్‌జి అబద అనగా ఓ నా దేవుడా! ఒకవేళ నీవు ఈ రోజు ఈ (కేవలం 313 మంది ఉన్నటు వంటి) సమాజాన్ని నాశనం చేసినచో ప్రళయ దినము వరకు ఎవరు కూడ నీకు దాసులు కారు. ఆ పదాలను హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి వినగానే ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఇంతగా ఎందుకు ఆవేదన చెందుతున్నారు?. నేను మీకు విజయాన్ని చేకూర్చుతాను అని అల్లాహ్ తాలా మీతో పటిష్టమైన వాగ్దానం చేసినాడు కదా!. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. అది నిజమే. కాని అల్లాహ్ స్వలంభువుడు అని నేను భయపడుచున్నాను. అనగా తాను చేసిన వాగ్దానాన్ని తప్పకుండా నెరవేర్చాలని అల్లాహ్‌కు ఎలాంటి ఆంక్ష ఉండదు.

(బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 255-256).

భీకరమైన యుద్ధం ప్రారంభకాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుడారం నుండి బయటికి వచ్చి సైనికులను యుద్ధం కోసం ప్రోత్సహించారు. సైనికులు తమ తమ వరుసలలో అల్లాహ్ అక్బర్ అని నినాదించ సాగారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా కూడ భీకరంగా యుద్ధం చేశారు. హుజూర్ (స) ప్రక్కనే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి యుద్ధం చేయసాగారు.

హజ్రత్ అబూబకర్ రజి గారి అసాధారణమైన వీరత్వం బహిర్గతమైనది. వారు ప్రతి దుష్టుడితో పోరాడేవారు. ప్రత్యర్థిగా తన కుమారుడైన కూడ వెనుకాడేవారు కాదు. ఈ యుద్ధంలో వారి కుమారుడైన అబ్దుర్రహ్మాన్ అవిశ్వాసుల వైపు నుండి పోరాడుటకు వచ్చాడు. అరబ్ యొక్క గొప్ప వీరులలో అతడు కూడ ఒక్కడు. విల్లు విద్యలో ఖురైష్‌లలోనే చాలా గొప్ప నేర్పుడిగా గుర్తించబడేవాడు. అతడు ఇస్లాంను స్వీకరించిన తరువాత ఒకసారి తన తండ్రితో ఇలా అన్నాడు. బదర్ యుద్ధంలో మీరు నా గురికి చాలా స్పష్టముగా సూటిగా ఉన్నారు. కాని నేను మిమ్ములను చూసి ప్రక్కకు తప్పుకున్నాను. మిమ్ములను హతమార్చలేదు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఒకవేళ నీవు నా గురికి చిక్కినచో నేను నిన్ను వదిలి పెట్టేవాడిని కాదు.

( సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి అలీ ముహమ్మద్ సలాబి పుట 108-109, మక్తబ అల్ ఫుర్ఖాన్ పాకిస్తాన్)

ఈ విషయాన్నే ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి భోజనం చేస్తున్నారు. వివిధ అంశాలను గూర్చి చర్చలు జరుగుతున్నాయి. తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించిన హజ్రత్ అబూబకర్ రజి పెద్ద కుమారుడైన హజ్రత్ అబ్దుర్రహ్మాన్ గారు బదర్ లేదా ఉహద్ యుద్ధంలో అవిశ్వాసుల వైపు నుండి పాల్గొన్నాడు. అతడు భోజనం చేస్తూ మాటలలో పడి ఇలా అన్నాడు. అబ్బా జాన్ ఆ యుద్ధంలో ఫలాన సమయంలో ఫలాన చోట నుండి వెళ్ళుచున్నారు. ఆ సమయంలో నేను ఫలాన బండ రాయి వెనుకాల దాచుకున్నాను. నేను తలచుకున్నచో నీపై దాడి చేసి నిన్ను హత్యచేసేవాడిని. కాని నేనే నా తండ్రిని ఎందుకు చంపుకోవాలి అని ఆగిపోయాను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. దేవుడు నీకు విశ్వాసాన్ని అనుగ్రహించ దలిచాడు అందుకే నీవు ప్రాణాలతో బయపడ్డావు. లేనిచో దేవుని ప్రమాణం! ఒకవేళ నీవు నాకు కనబడినచో నేను నిన్ను అక్కడే చంపేవాడిని.

(తఫ్సీరే కబీర్, సంపుటి 9, పుట 588)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధ ఖైదీలను గూర్చి అభిప్రాయాన్ని సేకరించు విషయం, హజ్రత్ అబూబకర్ రజి ఏలాంటి సలహాను ఇచ్చారు?. చివరికి హజ్రత్ అబూబకర్ రజి సలహానే పాటించారా? లేదా? అనే విషయాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్‌మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఇలా వ్రాసారు: మదీనా చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైదీలను గూర్చి అభిప్రాయాలను సేకరించారు. అరబ్‌లో ఖైదీలను శాశ్వత బానిసలుగా లేదా హతమార్చే సాంప్రదాయం ఉండేది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రెండు విధానాల పట్ల అయిష్టతను వ్యక్తపరిచారు. పైగా యుద్ధ ఖైదీలను గూర్చి అప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు కూడ అవతరించలేదు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి నా దృష్టిలో వీరి నుండి పరిహారం తీసుకొని వీరిని విడిచివేయడం ఉత్తమం. ఎందుకనగా చివరికి వీరు కూడ మన బంధువులు సోదరులే కదా!. బహుశా రేపటి రోజులలో వీరిలో నుండే ఇస్లాం కోసం ప్రాణాలు అర్పించువారు కూడ జన్మించవచ్చును కదా! అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. కాని హజ్రత్ ఉమర్ రజి మాత్రం ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. పైగా ధర్మం విషయంలో బంధుత్వం వంటి వాటిని చూడకూడదు. వీరు వీరి చేష్టల వలన హత్య చేయబడుటకు అర్హులు. అంతేగాకా ముసల్మానులు స్వయముగా వారి వారి బంధువులను వారి స్వహస్తాలతోనే హతమార్చాలని ఆదేశించాలి అని సలహా ఇచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వాభావిక గుణంతో ప్రభావితులైన హజ్రత్ అబూబకర్ రజి అభిప్రాయాన్ని స్వీకరించారు. హతమార్చాలనే సలహాకు భిన్నముగా ఆదేశాలు జారి చేశారు. అన్యారాధులలో ఎవరైన వారి పరిహారం చెల్లించినచో వారిని వదిలి వేయబడును అని ఆదేశించారు. ఆ తరువాత ఈ నిర్ణయానికి అనుగుణముగానే దైవ ఆదేశాలు అవతరించాయి. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 367-368)

మదీనాలో ఒకసారి హజ్రత్ అబూబకర్ రజి మరియు ఇతర అనుచరులు అనారోగ్యమునకు గురైనారు. ఈ అంశంను గూర్చి హజ్రత్ ఆయిషా రజి ఇలా

తెలిపారు. వారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరుణంలో హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ బిలాల్ రజి లు అనారోగ్యమునకు గురైనారు. మరల ఇలా తెలిపారు. నేను వారి ఇరువురిని పరామర్శించుచూ అబ్బా మీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడిగాను. అదే విధముగా బిలాల్ నీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడిగాను. మరల ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజికు జ్వరం వచ్చినప్పుడు ఈ పద్యం చదివేవారు.

కుల్లుమ్‌రిన్ ముసబ్బిహున్ ఫి అహలిహి
వల్ మౌతు అద్‌నా మిన్ షిరాకి నఅలిహి

అనగా ప్రతి వ్యక్తి తన కుటుంబంలో ఉదయం మేల్కొనగానే అతనికి శాంతిచేకూరాలని దుఆ చేయడం జరుగుతుంది. వాస్తవానికి మరణం అతని చెప్పుల కంటే చాలా సమీపంలోనే ఉంటుంది. హజ్రత్ బిలాల్ రజికు జ్వరం తగ్గినప్పుడు గట్టి గట్టిగా ఏడిస్తూ కొన్ని పద్యాలు చదివేవారు. వాటిలో మక్కాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి లోయలను గూర్చిన ప్రస్తావన ఉండేది. వాటిని గుర్తు చేసుకునేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెంతకు చేరుకొని అన్ని విషయాలను హుజూర్ (స)తెలియజేసేదానిని. అనగా హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి సమాధానం ఇచ్చేవారో, హజ్రత్ బిలాల్ రజి ఎలాంటి సమాధానం ఇచ్చేవారో తెలియజేసేదానిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఏ విధముగానైతే మాకు మక్కాను ప్రియమైన దానిగా చేసినావో అదే విధముగా మదీనాను కూడ మా కోసం ప్రియమైన నగరంగా లేదా అంతకు మించి మార్చుము. ఈ నగరాన్ని ఆరోగ్యమును ప్రసాదించు నగరముగా మార్చుము. మా కోసం ఇక్కడ కొలమాణి కములైన సాఅ ముద్దాలో శుభములను కల్పించుము. ఈ ముద్దా, సాఅలు తూకపు కొలతలు. ఈ ప్రాంతపు జ్వర వాతవరణమును ఇక్కడి నుండి జుఉఫా వైపు మళ్ళించుము. జుఉఫా కూడ మక్కా నుండి మదీనా వైపుకు వెళ్ళు మార్గంలోని 82 మైళ్ళ దూరంలో గలదు.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, అల్ అన్సార్ బాబ్ మఖ్దము న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లమ వ అస్‌హాబిహిల్ మదీనాత హదీస్ 3926)( షరఅ జర్కనీ సంపుటి 2, పుట 172, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 1996).

ఉహద్ యుద్ధంను గూర్చి ఈ విధమైన కథనాలు గలవు: ఈ యుద్ధం హిజ్రి 3వ సంవత్సరం షవ్వాల్ మాసంలో అనగా క్రి॥ శ॥ 624వ సంవత్సరంలో ముసల్మానులు మరియు ఖురైష్‌ల మధ్య జరిగింది. హిజ్రి 3వ సంవత్సరం చివరలో మక్కాకు చెందిన ఖురైష్‌లు మరియు వారికి సహకరించునట్టి తెగలు ఒక సైన్యంగా ఏర్పడి మదీనాపై యుద్ధం చేయడానికి వస్తున్నట్లుగా తెలిసింది. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఏకం చేసి ఖురైష్‌ల దాడిని గూర్చి తెలుపుచూ మదీనాలో ఉంటూ వారిని ఎదుర్కొవాలా? బయటికి వెళ్ళి యుద్ధం చేయాలా? అని సలహాలు కోరినారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 483-484)

ఈ అంశంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం, ఏ గారు ఈ విధముగా వ్రాసారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఏకం చేసి ఖురైష్‌ల దాడిని గూర్చి వివరిస్తూ మదీనాలో ఉండి ఎదుర్కొవాలా? లేదా బయటికి వెళ్ళి యుద్ధం చేద్దామా? అని అభిప్రాయాన్ని కోరినారు. అభిప్రాయాన్ని సేకరించడానికి ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల కౄరత్వంను గూర్చి తెలియజేశారు. ఆపై ఇలా అన్నారు. ఈ రోజు రాత్రి నేను కలలో ఒక ఆవును చూశాను. పైగా నా ఖడ్గపు కొన కూడ విరిగినట్లు కూడ చూశాను. ఆపై ఆ ఆవు కోయబడినట్లు కూడ చూశాను. మరల నేను నా చేతిని ఒక పటిష్టమైన, పదిలమైన కవచంలో దాచుకున్నట్లు కూడ చూశాను. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. మరల నేను ఒక జంతువు వీపుపై నిలబడినట్లు చూశాను. అప్పుడు అనుచరులు ఓ రసూలుల్లాహ్(స)! మీరు ఆ కలకు ఏమని అర్థం తీసుకున్నారు? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఆవు కోయబడడం అనగా నా అనుచరులలో కొందరు ప్రాణాలు కోల్పోతారు. నా ఖడ్గపు కొన విరిగిపోవడం అనగా నా బంధువులలో ఒకరు అమరులవుతారు. లేదా బహుశా ఈ యుద్ధంలో నాకే ఏదైన బాధ కల్గవచ్చును. కవచంలో చేతిని దాచుకోవడానికి అర్థం ఈ యుద్ధాన్ని ఎదుర్కొవడానికి మనం మదీనాలో ఉండి పోరాడినచో చాలా ప్రయోజన కరం. ఒక జంతువుపై స్వారి చేయడం అనగా అవిశ్వాసుల పతాకమును పట్టుకున్న నాయకుడు ఇన్షా అల్లాహ్ ముసల్మానుల చేతిలో చంపబడును.

ఆ తరువాత హుజూర్ (స) అనుచరుల అభిప్రాయాలను సేకరించడం ప్రారంభించారు. అనగా ప్రస్తుత పరిస్థితులలో ఏమి చేద్దాం? అని అడిగారు. కొందరు అనుభవజ్ఞులైన అనుచరులు అన్ని పరిస్థితులను ఆలోచించి బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలకు ప్రభావితులై మదీనాలో ఉండే యుద్ధం చేద్దాం అని సలహా ఇచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆ అభిప్రాయాన్ని ఇష్టపడ్డారు. మనం మదీనాలో ఉండి శత్రువులను ఎదుర్కొవడంలోనే ప్రయోజనం ఉన్నదని నేను కూడ భావిస్తున్నాను అని తెలిపారు. కాని అనుచరులలో అధికులు ప్రత్యేకించి నవయువకులు బదర్ యుద్ధంలో పాల్గొనని వారు, తమ మరణంను ధార్మిక సేవకు అంకితం చేయాలని తపించేవారు మనం బయటికి వెళ్ళి విశాల మైదానంలో యుద్ధం చేద్దాం అని పదే పదే కోరసాగారు. వారు పదే పదే ఎంతగా తమ అభిప్రాయాన్ని విన్నవించుకున్నారు అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉత్సాహాన్ని చూసి చివరికి వారి అభిప్రాయాన్ని అంగీకరించారు. అలా మనం విశాల మైదానంలోనే యుద్ధం చేద్దాం అని ఆదేశాలు జారి చేశారు. జుమా నమాజ్ తరువాత మరోసారి హుజూర్ (స) ముసల్మానులలో దైవ మార్గంలో యుద్ధం చేయడం కోసం తమను తాము అర్పించుకొని పుణ్యంను పొందమని ప్రోత్సహించారు. ఆ తరువాత హుజూర్ (స) తమ ఇంట్లోకి వెళ్ళి హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల సహకారంతో తలపాగను చుట్టుకున్నారు. యుద్ధ వస్త్రములను ధరించి ఆయుధాలను ధరించారు. ఆపై అల్లాహ్‌ను స్మరించు కుంటూ ఇంట్లో నుండి బయటికి వచ్చారు. కాని అంతలోనే నవయువకులైన అనుచరులకు కొందరు అనుభవజ్ఞులైన అనుచరులు నచ్చజెప్పడంతో వారు తమ తప్పును అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయానికి భిన్నముగా తమ నిర్ణయాన్ని వ్యక్తపర్చకూడదని తెలుసుకొని పాశ్చాత్తాపం పొందారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలను ధరించి రావడంను చూసిన ఆ యువ అనుచరులు ఇంకా సిగ్గుపడుతూ వారందరు ఒకే కంఠంతో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్(స)! మేము తప్పు చేశాము. మీ నిర్ణయానికి భిన్నముగా మా నిర్ణయాన్ని మీతో అంగీకరింపజేశాము. కావున మీకు నచ్చిన విధముగానే యుద్ధం చేయండి. ఇన్షా అల్లాహ్ ఆ విధానంలోనే శుభములు కల్గును అని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు.

దేవుని ప్రవక్త కవచంను, ఆయుధాలను ధరించిన తరువాత దేవుని తీర్మాణం వెలువడకుండానే వాటిని విడిచి వేయడం ప్రవక్త వైభవానికి తగనిచర్య. ఏదిఏమైనప్పటికి అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముందుకు కదలండి. ఒకవేళ మీరు సహనంతో పోరాడినచో దేవుని సహాయ సహకారములు మీకు తప్పకుండా లభిస్తాయని గుర్తుంచుకోండి. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 484-486)

ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఖడ్గాన్ని చేతపట్టుకొని దీని హక్కును ఎవరు నెరవేరుస్తారు? అని అడిగారు. ఆ సమయంలో అనేక మంది అనుచరులు ఆ ఖడ్గమును తమకు అనుగ్రహించినచో ఎంత బాగుండునో అని ఆకాంక్షను వ్యక్తపరిచారు. అలా వ్యక్తపర్చిన వారిలో హజ్రత్ అబూబకర్ రజి కూడ ఒకరు.

(షరఅ జర్కాని, అలల్ మువాహిబ్ లిద్దునియా, సంపుటి 404, ఉహద్ యుద్ధం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 1996)

సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విషయాన్ని ప్రస్తావించుచూ ఇలా పేర్కొన్నారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఖడ్గాన్ని చేత పట్టుకొని దీనిని తీసుకొని దీని హక్కును నెరవేర్చు వారు ఎవరు? అని అడిగారు. అనేక మంది అనుచరులు ఈ ఘనతను దక్కించుకోవడం కోసం తమ చేతులను ముందుకు చాపారు. వారిలో హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ జుబైర్ రజి మరొక కథనములో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజిలు కూడ ఉన్నట్లు పేర్కొన్నారు. కాని హుజూర్ స తమ చేతిని ముందుకు అనలేదు. దీని హక్కును నెరవేర్చువారు ఎవరైనా ఉన్నారా? అని అడుగుతూనే ఉన్నారు. చివరికి అబూదుజాన అన్సారి రజి తమ చేతిని ముందుకు చాపినారు. ఆపై ఓ రసూలుల్లాహ్ (స)! నాకు అనుగ్రహించండి అని అడిగారు. హుజూర్ (స) ఆ ఖడ్గాన్ని వారికి ఇచ్చారు." (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 489)

ఉహద్ యుద్ధంలో అవిశ్వాసులు వెనుదిరిగి వచ్చి దాడి చేసినప్పుడు ముసల్మానులు చాలా ఇబ్బందులను ఎదుర్కొవలసి వచ్చింది. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హుజూర్ (స) అమరులైనారు అనే వార్త వ్యాపించినది. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వార్త మరియు కొంత మంది అనుచరులు చెల్లా చెదురైనారు అనే వార్తల తరువాత అందరి కంటే ముందుగా హజ్రత్ కాఅబ్ బిన్ మాలిక్ రజియల్లాహ్ తాలా అన్‌హు దృష్టి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పడింది. వారు ఇలా తెలిపారు. నేను ఖూద్ మధ్యలో హుజూర్ (స) గారి మెరుస్తున్న కన్నులను చూశాను. కావున గట్టిగా ఇలా అరిచాను. ఓ ముసల్మానులారా! మీరు సంతోషించండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనలో ఉన్నారు. ఆ అరుపులు విని నిశబ్దముగా ఉండమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతులతో సైగ చేశారు. ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లంను గుర్తించగానే హుజూర్ (స) ముసల్మానులను వెంట పెట్టుకొని ఒక లోయవైపు ప్రయాణించారు. హుజూర్ (స)తో పాటు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి మరియు హజ్రత్ హారిస్ బిన్ సిమ్మా రజిలు మొ॥వారు కూడ ఉన్నారు.

(తారీఖే తిబ్రీ లి అబీ జాఫర్‌ముహమ్మద్ బిన్ జరీర తిబ్రి, ఘజ్వాయే ఉహద్ సంపుటి 3, పుట 70, దారుల్ ఫికర్ బెహరూత్ 2002)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున తమ అనుచరులతో మరణించుటకు సిద్ధముగా ఉన్నాము అని బైఅత్ తీసుకున్నారు. బాహ్యముగా ముసల్మానులు ఓటమిపాలైనప్పుడు వారే స్థిరముగా ఉన్నారు. వారు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుకున్నారు. ఈ క్రమంలోనే కొందరు అనుచరులు అమరులైనారు. అలా బైఅత్ చేయు భాగ్యము పొందిన వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ రజి, మరియు హజ్రత్ అబూదజాన రజిలు ఉన్నారు.

(అల్ అసాబ భాగం3, పుట 431, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)

ఉహద్ యుద్ధంను గూర్చిన పరిస్థితులను తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వివరముగా పేర్కొన్నారు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ఏకమైన అనుచరులు వారు చూపించిన వీరత్వంనకు ఉదాహరణ చరిత్రలో ఎక్కడ కూడ కనబడదు. వారు దీపపు పురుగుల వలే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ చేరుకొని హుజూర్ (స) కోసం తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధమైనారు. ఏ దాడి పడిన కూడ అనుచరులు అడ్డుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడేవారు. వెంటనే శత్రువులపై కూడ దాడులు చేసేవారు. హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ రజిలు శత్రువులపై అసంఖ్యామైన దాడులు చేశారు. వారి వరుసలను వెనుకకు నెట్టివేశారు. అబూ తల్హా రజి బాణాలు వేస్తూ వేస్తూ మూడు విల్లులను విరగొట్టారు. శత్రువులు వేస్తున్న బాణాలను దీటుగా ఎదుర్కొంటూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీరమునకు తమ శరీరమును అడ్డుగా పెట్టి కాపాడారు. సఅద్ బిన్ వఖాస్ రజికు స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బాణాలు అందించేవారు. సఅద్ రజి ఆ బాణాలను శత్రువులపై విచ్చలవిడిగా విసిరేవారు. ఒకసందర్భములో హుజూర్ (స) సఅద్ రజితో ఇలా అన్నారు: నా తల్లిదండ్రులు నీకు అంకితం అగుదురు గాకా!. నీవు వరుసగా బాణాలను విసురుతూనే ఉండుము. సఅద్ రజి తమ చివరి క్షణాల వరకు ఈ పదాలను ఎంతో గర్వముగా చెప్పుకునేవారు. అబూ దజాన రజి చాలా సమయం వరకు తమ శరీరంతో హుజూర్ (స)ను కనబడకుండా అడ్డుగా నిలిచారు. బాణాలు, రాళ్ళు ఏవి వచ్చిన కూడ వారే ఎదుర్కొనేవారు. ఫలితముగా వారి శరీరం బాణాలతో రంధ్రాలు పడిపోయింది. అయినా కూడ వారు ఉఫ్ అని కూడ అనలేదు. ఒకవేళ వారు కదలినచో ఎక్కడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీరం శత్రువులకు కనబడుతుందో, ఎక్కడ హుజూర్ (స)కు బాణాలు తగులుతాయో అని జాగ్రత పడ్డారు. తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడడం కోసం ఎన్నో ఖడ్గపు దాడులను తమ శరీరంను అడ్డుపెట్టి ఎదుర్కొన్నారు. ఈ ప్రయత్నంలోనే వారి చేతులు రంధ్రాలు పడి శాశ్వతముగా పనిచేయకుండా అయిపోయింది. కాని ఈ కొద్ది మంది అనుచరులు ఆ తూఫాన్‌ను ఎప్పటి వరకు ఎదుర్కొగలరు. అది నలువైపుల నుండి ఉవ్వేత్తున ఎగిసి పడే అలల వలే వస్తున్నది. శత్రువుల ప్రతి దాడి ముసల్మానులను ఒకచోట నుండి మరోచోటుకు తీసుకవెళ్ళేది. కొద్ది శాంతించినట్లుగా కనబడగానే ముసల్మానులు మరల యుద్ధం చేస్తూ తమ ప్రియమైన ప్రవక్త వద్దకు చేరుకునేవారు. కొన్ని సందర్భాలలో ఎంత భయంకరమైన దాడులు జరిగాయనగా, ఆయా సమయాలలో కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే ఉండేవారు. ఈ క్రమంలోనే ఇలాంటి ఒక సందర్భం వచ్చింది. హుజూర్ (స) చుట్టు కేవలం 12 మంది అనుచరులు మాత్రమే ఉన్నారు. మరొక సందర్భములో కేవలం ఇద్దరు అనుచరులు మాత్రమే ఉన్నారు. వారిలో హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి, జుబైర్ రజి, సఅద్ బిన్ వఖాస్ రజి, అబూ దుజాన రజి అన్సారి, సఅద్ బిన్ మాఅజ్ రజి, తల్హా అన్సారి రజి పేర్లు ప్రత్యేకమైనవి. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 495-496)

ఉహద్ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దంతాలు విరిగిపోయిన సందర్భమును గూర్చి హజ్రత్ అబూబకర్ రజి తెల్పిన అంశాలను హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఉహద్ యుద్ధం రోజున జరిగిన సంఘటనలను గూర్చి ఇలా తెలిపారు: ఆ రోజు మొత్తం తల్హాదియే. ఆ తరువాత వివరముగా తెలిపారు: ఉహద్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగి చేరిన వారిలో నేను ఒకడిని. ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి యుద్ధం చేస్తూ హుజూర్ (స)ను కాపాడుతున్నాడు. కథకుడు మరల ఇలా తెలిపాడు: నా అభిప్రాయం మేరకు ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుతున్నాడు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. బహుశా అతడు తల్హా అయితే ఎంత బాగుండునో అని పించినది. నాకు అవకాశం లభించలేదు. కావున మా వంశానికి చెందిన వ్యక్తియే అయినచో నాకు సంతోషం కల్గుతుంది. హజ్రత్ అబూబకర్ రజి ఆ సమయంలో ఈ విధముగా ఆలోచించారు. మరల ఇలా తెలిపారు: నా మధ్యలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యలో ఒక వ్యక్తి ఉన్నాడు. కాని నేను అతనిని గుర్తు పట్టలేక పోయాను. నిజానికి చూసినచో నేను ఆ వ్యక్తి కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా దగ్గరిలోనే ఉన్నాను. అతడు చాలా వేగంగా నడుస్తున్నాడు. కాని నేను అంత వేగంగా నడవలేక పోతున్నాను. మొత్తనికి అతనిని చూడగా అతడు అబూ ఉబైదహ్ బిన్ జర్రహ్ రజి . ఆ తరువాత నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాను. అప్పటికే హుజూర్ (స) ఎదుటి రెండు దంతాలు కత్తెరించు నట్టి దంతాలలో మధ్య దంతం విరిగిపోయాయి. ముఖము గాయాలతో నిండి ఉన్నది. హుజూర్ (స) చెంపలకు తల కవచపు ఒక ముక్క గుచ్చుకున్నది. మీరు ఇద్దరు మీ స్నేహితునికి సహాయం అందించండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అనగా హుజూర్ (స) తల్హాకు సహాయం చేయండి అని తెలిపారు. అప్పటికే వారి శరీరం నుండి చాలా రక్తం కారిపోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా నాకు సహాయం అందించండి అని అనకుండా తల్హాకు సహాయం చేయండి అని అన్నారు. మేము వారిని వదిలి పెట్టి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన చెంపలలో గ్రుచ్చుకున్న ఇనుప ముక్కలను తీయడానికి నేను ముందుకు వెళ్ళాను. అప్పటికే హజ్రత్ అబూ ఉబైదహ్ రజినాతో ఇలా అన్నారు. నేను మీకు నా హక్కును గూర్చి ప్రమాణం చేస్తున్నాను. మీరు నా కోసం ఆ పనిని వదిలి వేయండి. కావున నేను ఆ పనిని వారికి వదిలి వేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎక్కడ బాధ కల్గుతుందో అనే ఉద్దేశంతో అబూ ఉబైదహ్ తన చేతులతో ఆ ఇనుప కడ్డిముక్కలను తీయడానికి ఇష్టపడలేదు. అందుకే వారు తమ నోటితో వాటిని తీయడానికి ప్రయత్నించారు. ఒక ముక్కను బయటికి లాగటంతో ఆ ముక్కతో పాటు వీరి దంతము కూడ ఒకటి విరిగిపోయింది. అప్పుడు నేను వారి వలే రెండవ ముక్కను తీయడానికి ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించాను. మరల హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నేను వారితో నేను కూడ మీ వలె ఆ రెండవ ముక్కను తీస్తాను అని అన్నాను. అబూ ఉబైదహ్ రజి మరల ఇలా అన్నారు. నేను మీకు నా హక్కును గూర్చి ప్రమాణం చేస్తున్నాను. మీరు ఆ పనిని కూడ నా కోసం వదిలి వేయండి. వారు హజ్రత్ అబూబకర్ రజితో విన్న వించుకోగా, హజ్రత్ అబూబకర్ రజి అక్కడి నుండి తప్పుకున్నారు. వారు రజి మరల ఆ విధముగానే ఆ రెండవ ముక్కను తీశారు. అప్పుడు కూడ అబూఉబైదహ్ రజి గారి రెండవ దంతము విరిగి ఆ ముక్కతోనే బయటికి వచ్చింది. మొత్తానికి అబూఉబైదహ్ ముందు వరసలో దంతాలు విరిగిన వారిలో చాలా అందముగా కనిపించేవారు.

ఆ తరువాత మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రథమ చికిత్స చేసి హజ్రత్ తల్హా రజి వద్దకు చేరుకున్నాము. వారు ఒక గుంతలో పడిపోయారు. వారి శరీరంపై బాణాలు, బల్లెములు, ఖడ్గపు దాడుల గుర్తులు సుమారు 70 వరకు ఉన్నాయి. వారి ఒక చేతి వ్రేలు కూడ తెగిపోయింది. మేము వారికి కూడ ప్రథమ చికిత్స చేశాము.

(సుబులుల్ హుదా సంపుటి 4, పుట 199-200 ఘజ్వా ఉహద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)( లుఘతుల్ హదీస్ రుబాయి నుఅమాని పద అర్థం. కుతుబ్ ఖానా లాహోర్ 2005)

హజ్రత్ అబూ ఉబైదహ్ రజి కాకుండా హజ్రత్ ఉఖ్బా బిన్ వహబ్ రజి మరియు హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి వారు కూడ ఈ ఇనుప ముక్కలు తీసినట్లు కథనాలలో గలదు. (షరఅ జర్కాని, సంపుటి 2, పుట 425, ఉహద్ యుద్ధం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1996) మొత్తానికి మొదటి కథనమే చాలా వరకు సరైనది.

ఉహద్ యుద్ధం రోజున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలసి పర్వతాన్ని ఎక్కినారు. అవిశ్వాసులు కూడ హుజూర్ (స)ను వెంబడించారు. బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు: అబూ సుఫ్యాన్ మూడు సార్లు ఇలా పిలిచాడు. వారిలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం ) ఉన్నాడా?.అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం ఇవ్వకూడదని అనుచరులను అడ్డుకున్నారు. మరల అతడు మూడు సార్లు మీలో

అబూ ఖుఅఫా కుమారుడు అనగా అబూబకర్ ఉన్నాడా? అని పిలిచాడు. ఆ తరువాత మరల అతడు మూడు సార్లు మీలో ఇబ్నే ఖత్తాబ్ అనగా ఉమర్ ఉన్నాడా? అని పిలిచాడు. ఆ తరువాత అతడు తన మిత్రుల వైపు వెళ్ళుచూ వీరందరు మృతి చెందారు అని అన్నాడు. ఆ మాట వినగానే హ్రజత్ ఉమర్ రజి తనను తాను అదుపు చేసుకోలేక పోయారు. వెంటనే ఓ అల్లాహ్ శత్రువా! దేవుని ప్రమాణం నీవు అబద్దం పలుకుచున్నావు. నీవు ఎవరి పేర్లను ప్రస్తావించావో వారందరు ప్రాణాలతోనే ఉన్నారు. నీకు బాధకల్గించు విషయమేమనగా నీవు చూడవలసింది ఇంకా చాలానే ఉన్నది అని అన్నారు. (సహి బుఖారి, కితాబు జిహాద్ వస్సిౖరు... హదీస్ (3039)

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడి సృహ కోల్పోయిన విషయాన్ని ఆ తరువాత జరిగిన సంఘటనలను గూర్చి తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. “ కొంత సమయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సృహలోకి వచ్చారు. ముసల్మానులు ఏకం కమ్మని అనుచరులు నలువైపుల మనుషులను పంపించారు. పారిపోయినా సైన్యం కూడ మరల ఏకమైనది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకొని పర్వతపు అంచునకు వెళ్ళిపోయారు. ఆ పర్వతపు అంచున కొద్దిగొప్ప సైన్యం నిలబడి ఉండడాన్ని చూసి అబూసుఫ్యాన్ చాలా బిగ్గరగా ఇలా అరిచాడు. మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చాము. కాని శత్రువులు వాస్తవాన్ని గ్రహించి గాయపడిన ఈ సైన్యం మరల ఎక్కడ దాడి చేస్తారో, మరల శత్రువు సైన్యానికి ముసల్మానులు ఎక్కడ బలైపోతారో అనే ఆలోచనతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూసుఫ్యాన్‌కు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఇస్లామీయ సైన్యం నుండి అతని మాటకు ఖండన లభించినందున తన మాట నిజమై ఉంటుందని అబూసుఫ్యాన్ భావించాడు. ఆ తరువాత అతడు ఇంకా బిగ్గరగా అరుస్తూ మేము అబూబకర్ రజిను హతమార్చాము అని అన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూకర్ రజిను కూడ ఎలాంటి సమాధానం ఇవ్వకూడదని అడ్డుకున్నారు. ఆ తరువా మరల అబూసుఫ్యాన్ బిగ్గరగా అరుస్తూ మేము ఉమర్ ను కూడ హతమార్చాము అని అన్నాడు. అప్పుడు ఉద్రేకంతో రగిలిపోతున్న ఉమర్ రజి అతనికి దేవుని దయ వలన మేము క్షేమముగానే ఉన్నాము, మిమ్ములను ఎదురించుటకు సిద్ధముగా ఉన్నాము అని సమాధానం ఇవ్వాలని అనుకున్నాడు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కూడ అడ్డుకొని ముసల్మానులను కష్టాలకు గురి చేయకుము, మౌనంగా ఉండుము అని అన్నారు. ఫలితముగా అవిశ్వాసులకు తాము ఇస్లాం స్థాపకులను, మరియు వారి కుడి, ఎడుమ భుజాలను కూడ హతమార్చాము అని భావించుకోసాగారు. అందువలన అబూసుఫ్యాన్ మరియు అతని మిత్రులు సంతోషంతో ఊలు హుబల్ ఊలు హుబల్ అని నినాదించసాగారు. మా గౌరవ ప్రధమైన హుబల్ విగ్రహా వైభవం గొప్పది. అది నేడు ఇస్లాంను అంతం చేసింది. ” హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: “ గాయపడిన ముసల్మానులు మరల ఎక్కడ శత్రువుల చేతిలో బలైపోతారో అని తమ మరణ ప్రకటన, అబూబకర్ రజి మరణ ప్రకటన, ఉమర్ రజి మరణ ప్రకటనలపై మౌనంగా ఉండమని సలహా ఇచ్చినటు వంటి ఆ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని వైభవపు విషయానికి వచ్చే సరికి , ఒక విగ్రాన్ని పొగడ్తుండడంను చూసి హుజూర్ (స) ఆత్మ తల్లడిల్లిపోయింది. వారు ఎంతో ఆగ్రహంతో అనుచరులను చూస్తూ మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదు? అని అడిగారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. అల్లాహ్ అఅలా వ అజల్ల- అల్లాహు అఅలా వ అజల్ల హుబల్ వైభవం గొప్పదని మీరు అబద్ధం అడుచున్నారు. మీ నినాదం అబద్దం. ఏకేశ్వరుడైన అల్లాహ్‌యే వైభవంతుడు. అతడే గొప్పవాడు. అలా హుజూర్ (స) ప్రాణాలతో ఉన్న విషయాన్ని తమ శత్రువుల వరకు చేరవేశారు. ఈ ధైర్యమైన, వీరత్వపు సమాధానపు ప్రభావం శత్రువు సేనలపై ఎంతగా పడిందనగా ఆ సమాధానంతో వారి నమ్మకాలన్ని మట్టిలో కలిసిపోయినా కూడ, వారి ముందు గాయపడిన పిడికెడు ముసల్మానుల సైన్యం ఉన్నప్పటికి, వారిపై దాడి చేసి వారిన సులువుగా హతమార్చే అవకాశాలు ఉన్నా కూడ వారు మరల దాడి చేయడానికి సాహసించలేక పోయారు. కేవలం వారికి లభించిన విజయానికే సంతోషాలు జరుపుకుంటూ మక్కాకు తిరిగి వెళ్ళిపోయారు. ” (ఇబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 252-253

హ్రజత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్హా ఇలా ఉల్లేఖించారు: అల్లజీనస్తజాబు లిల్లాహి వర్రసూలి మ్మిమ్ బఅది మా అసాబహుముల్ ఖర్హు లిల్లజీన అహసనూ మిన్హుం వత్తఖూ అజురున్ అజీం (ఆలే ఇమ్రాన్ :173) అనే సూక్తి అనుచరులను గూర్చి అవతరించినది. మరల ఇలా తెలిపారు. ఈ సూక్తి అనుచరులను గూర్చి తెల్పుచున్నది. అనగా ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త పిలుపును విన్నవారు. గాయపడిన తరువాత వారిలో ఎవరైతే సత్కార్యములను చేస్తారో, నిష్టాపరతను పాటిస్తారో వారి కోసం గొప్ప ప్రతిఫలం ఉన్నది. హ్రజత్ ఆయిషా రజి ఉర్వాతో ఇలా అన్నారు. ఓ నా సోదరి కుమారుడా! నీ తండ్రి జుబైర్ రజి మరియు హ్రజత్ అబూబకర్ రజి కూడ ఈ వర్గానికి చెందినవారే. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడినప్పుడు, అన్యారాధులు వెనుదిరిగి పారిపోయినప్పుడు మరల వారు ఎక్కడినుండైన దాడి చేయవచ్చును అనే అనుమానం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గింది. అందువలన హుజూర్ (స) వారిని ఎవరు వెంబడిస్తారు?అని అడుగగా, వారిలో 70 మంది ఆ పనికై తమను తాము అర్పించుకున్నారు. ఉర్వా ఇలా తెలిపారు. వారిలో హ్రజత్ అబూబకర్ రజి మరియు హ్రజత్ జుబైర్ రజిలు కూడ ఉన్నారు.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ అల్లజీన అస్తజాబు లిల్లాహి వర్రసూలీ.. హదీస్ 4077)

ఈ అంశంను గూర్చి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు. ఒక విచిత్రమైన విషయమేమనగా, ముసల్మానులపై ఖురైష్‌లకు విజయం లభించి నప్పటికి, బాహ్యముగా కూడ వారు ఆ విజయాన్ని ఆసరాగా తీసుకొని ప్రయోజనం పొందే అవకాశాలు ఉన్నప్పటికి మరోవైపు మదీనాపై కూడ దాడిచేయు మార్గం అందుబాటులో ఉన్నప్పటికి దేవుడు వారిని ఎంతటి భయాందోళనలకు గురి చేశాడనగా వారి మనస్సులో విజయంతో కూడ భయం చేరిపోయింది. ఉహద్ మైదానంలో వారికి లభించిన విజయాన్నే అదృష్టముగా భావించుకుంటూ త్వరత్వరగా మక్కాకు తిరిగిపోవాలని నిశ్చయించుకున్నారు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు జాగ్రతతో వెంటనే 70 మంది సైనికులతో కూడిన ఒక బృందాన్ని అందులో హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ జుబైర్ రజి లు కూడ ఉన్నారు. ఖురైష్‌లను వెంబడించుటకు పంపారు. ఇది బుఖారి కథనము. సాధారణ చరిత్రకారులు ఈ విధముగా పేర్కొన్నారు. హుజూర్ (స) అలీ రజిను లేదా మరి కొన్ని కథనాల ప్రకారం సఅద్ బిన్ అబీ వఖాస్ రజిలను వారిని వెంబడించుటకు పంపారు. ఆపై ఖురైష్‌ల సైన్యం మదీనాపై దాడి చేయాలనే ఆలోచనతో ఉన్నదా? లేదా? తెలుసుకొని రండి అని అన్నారు. ఆపై ఇలా తెలిపారు. ఒకవేళ ఖురైష్‌లు ఒంటెలపై ప్రయాణం చేస్తూ గుర్రాలను నడిపించుకుంటూ వెళ్ళుచున్నచో వారు మక్కాకు తిరిగిపోతున్నారని , వారికి మదీనాపై దాడి చేయాలనే ఆలోచనలు లేవని అర్థం. ఒకవేళ వారు గుర్రాలపై ప్రయాణం చేస్తున్నచో వారి ఆలోచనలు సరిగా లేవని అర్థం. అంతేగాకా ఒకవేళ ఖురైష్‌ల సైన్యం మదీనా వైపు ప్రయాణిస్తున్నచో వెంటనే తమకు సమాచారాన్ని అందించాలని కూడ తెలిపారు. మరల హుజూర్ (స) చాలా ఉద్వేగంతో ఇలా అన్నారు. ఒకవేళ ఖురైష్‌లు మదీనాపై దాడి చేసినచో దేవుని ప్రమాణం! మనం వారితో యుద్ధం చేసి వారికి వారి దాడుల ప్రతీకారాన్ని చూపించెదము. మొత్తానికి వారిని వెంబడించుటకు వెళ్ళిన సైన్యం ఖురైష్‌ల సైన్యం మక్కా వైపుకే వెళ్ళుచున్నదనే సమాచారంతో త్వరగానే తిరిగి వచ్చారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 499-500)

ఈ ప్రస్తావన ఇన్షా అల్లాహ్ ఇక ముందు కూడ కొనసాగుతుంది.

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

# జుమా ప్రసంగము

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మనం అవిశ్వాసుల చాలెంజ్‌ను స్వీకరించి ఆ రోజున బయలుదేరుతామని వాగ్దానం చేశాము. కావున మనం వెనుకడగు వేయకూడదు. అవసరమైనచో నేను ఒక్కడినే బయలు దేర వలసి వచ్చినను ఒక్కడినే బయలు దేరుతాను. నేను వెళ్ళుతాను శత్రువులతో ఒంటరిగానే యుద్ధం చేస్తాను.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖులఫాయే రాషిదీన్ సిద్దీఖే అక్బర్ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హుగారి విశిష్టతలు, మహత్యముల ప్రస్తావనలు.**

**బనూ నజీర్, బదర్ మౌఇద్, బనూ ముస్తలిఖ్ , అహ్‌జాబ్ యుద్ధాల ప్రస్తావన మరియు ఇఫఖ్ ఘటన వివరాలు.**

**గౌ॥ ముబారక భేగం , గౌ॥ మీర్ అబ్దుల్ వహీద్, గౌ॥ సయ్యద్ వఖార్ అహ్మద్ ఆఫ్ అమెరికా గార్ల విశిష్టతల ప్రస్తావన, నమాజే జనాజ.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 జనవరి 2022, (28 సులహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

ప్రస్తుతం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు కూడ ఈ ప్రస్తావనే కొనసాగుతున్నది. ఘజ్వా అహ్‌మరుల్ అస్వద్‌ను గూర్చి ఇలా వ్రాసారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ నుండి శనివారం రోజున తిరిగి వచ్చారు. ఆదివారం రోజున ఫజర్ సమయానికి హజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇచ్చి కూర్చొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఎదురుచూస్తున్నారు. అంతలోనే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫ్ బిన్ ముజనీ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వెదుకుంటూ వచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో నుండి బయటికి రాగానే వారు నిలబడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తాను తన కుటుంబ సభ్యుల వద్ద నుండి వస్తున్నాను అని తెలిపారు. అలా వస్తున్న తరుణంలో నేను మలల్‌కు చేరుకోగా ఖురైష్‌లు అక్కడ బస చేసి ఉన్నారు. మలల్ మక్కా నుండి మదీనాకు వచ్చునట్టి మార్గంలో మదీనాకు 28 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ప్రాంతం. అక్కడ వారు అబూసుఫ్యాన్ తన సన్నిహితులతో మీరు ఏమి సాధించలేక పోయారు. మీరు కేవలం వారికి నష్టాన్ని కల్గించారు. అనగా ముసల్మానులకు నష్టాన్ని కల్గించారు. బాధించారు. ఆ తరువాత వారిని వదిలివేసి వచ్చారు. అంతేగాని వారిని నాశనం చేయలేదు అని అన్నాడు. అందుకు మిగిలిన అవిశ్వాసులు మీరు ముసల్మానులలో గొప్ప గొప్ప వారిని ప్రాణాలతో వదిలి పెట్టి వచ్చారు. వారు మీతో పోరాడుటకు ప్రజలను ఏకం చేయుదురు. కావున వెనుకకు వెళ్దాం పదండి. వారిలో మిగిలిన వారి నామరూపాలు లేకుండా అంతం చేసివద్దాం అని చర్చించుకోసాగారు. సఫ్వాన్ బిన్ ఉమయ్య వారిని అలా చేయకూడదని అడ్డుకుంటున్నాడు. అనగా అవిశ్వాసులలో అతడు కూర్చొనియే ఉన్నాడు. అతడు వారిని అడ్డుకుంటున్నాడు. ఆపై ఇలా అన్నాడు. ఓ నా జాతి ప్రజలారా! మీరు అలా చేయకండి. ఎందుకనగా వారు యుద్ధం చేశారు. ఎవరైతే యుద్ధంలో పాల్గొనలేదో ఇప్పుడు వారు కూడ మీతో యుద్ధం చేయుటకు పాల్గొన వచ్చునని నేను భయపడుతున్నాను. కావున మీరు మక్కాకు బయలు దేరండి. మీకు విజయమైతే లభించినది. ఒకవేళ మీరు వెనుకకు వెళ్ళినచో మీరు ఓడిపోతారనే భయం నాకు కల్గుతున్నది. అని చర్చించుకున్నట్లు వినిపించాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజినుు హజ్రత్ ఉమర్ రజినుు పిలిపించి వారికి ముజ్‌నీ వ్యక్తి తెల్పిన విషయాన్ని వివరించారు. అప్పుడు వారు ఇరువురు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! శత్రువుల వైపు వెళ్దాం పదండి. తద్వారా వారికి మన పిల్లలపై దాడి చేసే అవకాశమే లభించదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ చదువించిన తరువాత ప్రజలను పిలిపించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్‌తో శత్రువులను ఎదుర్కొవడానికి బయలుదేరాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను ఆదేశిస్తున్నారని, మాతో గతంలో పోరాడిన వారే బయలుదేరాలని అనగా ఉహద్ యుద్ధంలో పాల్గొన్న వారు మాత్రమే అని ప్రకటన చేయమని తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పతాకంను తెప్పించారు. వాస్తవానికి దానిని నిన్ననే దాచి పెట్టడం జరిగింది. దానిని ఇంకా తెరువలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పతాకమును హజ్రత్ అలీ రజికు అప్పగించారు. హజ్రత్ అబూబకర్ రజికు అప్పగించినట్లు మరొక కథనములో గలదు.

(సుబులుల్ హుదా సంపుటి 4, పుట 308-309, ఘజ్వా అహమరుల్ అస్వద్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)(మోజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 225, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మొత్తానికి ముసల్మానుల ఈ సైన్యం మదీనా నుండి 8 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి అహమరుల్ అస్వద్ ప్రాంతానికి చేరుకోగా అన్యారాధులకు భయం పట్టుకున్నది. ఫలితముగా వారు మదీనాపై దాడి చేయాలనే ఆలోచనలను విరమించుకొని మక్కాకు తిరిగి వెళ్ళిపోయారు.

(సయ్యదినా అబూబకర్ వ్యక్తిత్వం, వ్యవహారశైలి. అలీ ముహమ్మద్ సలాబి, ఉర్దూ అనువాదం పుట 113)

ఘజ్వా బనూ నజీర్ హిజ్రి 4వ సంవత్సరం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కూడిన ఒక చిన్న బృందంతో బనూ నజీర్ ప్రాంతానికి చేరుకున్నారు. హుజూర్ (స) అక్కడి ఎందుకు వెళ్ళారు అనే అంశంను గూర్చి అనేక కథనాలు లభిస్తుంటాయి. ఒక కథనము మేరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు మృతుల పరిహారంను వసూలు చేసుకరావడానికి వెళ్ళారు. ఆ సమయంలో హుజూర్ (స) తో పాటు 10 మంది అనుచరులు కూడ ఉన్నారు. వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజిలు కూడ ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు చేరుకొని పరిహారంను అడిగారు. అందుకు యూదులు హాం హాం! ఓ అబుల్ ఖాసిం! మీరు ముందుగా భోజనం చేయండి. ఆ తరువాత వచ్చిన పనిని గూర్చి చూద్దాం అని అన్నారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గోడకు ఆనుకొని కూర్చున్నారు.

యూదులు పరస్పరం కుట్ర పన్నారు. ఇలా అనుకున్నారు. ఆ వ్యక్తిని అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయుటకు ఇంతకన్న మంచి అవకాశం మీకు లభించదు.కావున మీలో ఎవరు ఈ ఇంటిపైకి ఎక్కి ఒక పెద్ద బండరాయిని క్రిందికి వేస్తారు. ఫలితముగా మనకు ముక్తి లభిస్తుంది. అందుకు యూదుల నాయకుడు ఒకరు అమర్ హజష్ అందుకు సిద్ధమైనాడు. అందుకే ఈ పనిని తాను చేస్తానని అంగీకరించాడు. కాని ఆ సమయంలోనే సల్లాం బిన్ మిష్కం అనే మరొక నాయకుడు ఆ ఆలోచనను వ్యతిరేకించాడు. ఇలాంటి పన్నులు చేయకండి. దేవుని ప్రమాణం! మీరు ఆలోచించే ప్రతీది ఆ వ్యక్తికి తెలుస్తుంది. దీనిని ద్రోహం అంటారు. నిజానికి చూసినచో మనకు వారికి ఒప్పందం జరిగింది అని నచ్చజెప్పాడు. అయినా కూడ ఆ నాయకుడు అనగా బండరాయిని క్రింద పడవేయు వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బండరాయిని వేయుటకు ఇంటికి పైకి ఎక్కినాడు. ఆ కుట్రను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా సమాచారంను అందించాడు.

యూదులు ఏమి చేయబోతున్నారు అనే విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా హుజూర్ (స)కు సమాచారంను అందించాడు. హుజూర్ (స) వెంటనే అక్కడి నుండి లేచి తన మిత్రులను అక్కడే వదిలి హుజూర్ (స) కు ఏదో అత్యవసర పని ఉన్నట్లుగా వడివడిగా అక్కడి నుండి వెళ్ళిపోయారు. హుజూర్ (స) చాలా వేగంగా నడుస్తూ మదీనాకు చేరుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత హ్జరత్ ముహమ్మద్ బిన్ మసల్మా రజిను బనూ నజీర్ తెగ వారి వద్దకు మీరు మా నగరం నుండి వెళ్ళిపోండి, మీరు ఇకపై మా నగరంలో ఉండడానికి వీలు లేదు. మీరు పన్నిన కుట్ర సరాసరి ద్రోహమనబడుతుంది అనే సందేశాన్ని ఇచ్చి పంపారు. ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు 10 రోజుల వ్యవధిని ఇచ్చారు. కాని వారు తిరస్కరించారు. మేము మా ప్రాంతాన్ని విడిచి ఎక్కడికి వెళ్ళము అని ఎదరు సమాధానం ఇచ్చారు. ఆ తిరుగుబాటు సమాధానం తరువాత ముసల్మానులు యుద్ధానికి సిద్ధమైనారు. ముసల్మానులందరు ఏకమైన తరువాత ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగవైపు బయలు దేరినారు. యుద్ధ పతాకంను హ్జరత్ అలీ రజి పట్టుకున్నారు. ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోటలను చుట్టు ముట్టారు. వారికి సహాయాన్ని అందించడానికి ఎవరు ముందుకు రాలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగవారిపై సైనిక చర్యను చేపట్టారు. ఇషా సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ 10 అనుచరులతో కలసి తమ ఇంటికి తిరిగి వెళ్ళారు. ఆ సమయంలో ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ సైన్య బాధ్యతలను హ్జరత్ అలీ రజికు అప్పగించారు. కాని ఇతర కథనాలలో ఈ భాగ్యము హ్జరత్ అబూబకర్ రజికు లభించినట్లు గలదు. ఒకవైపు ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా కఠినముగా ముట్టడి చేశారు. అల్లాహ్ తాలా వారి మనస్సులో అనగా యూదుల మనస్సులో ముసల్మానుల అంటే భయాన్ని కల్గించాడు. చివరికి వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆయుధాలు గాకుండా ఒంటెలపై మోసుకొని తీసుకపోయే ప్రతి సామాగ్రిని తీసుకొని పోవుటకు అనుమతినివ్వాలని, వారి ప్రాణాలకు హాని కల్గించకూడదని, అలా వలస వెళ్ళుటకు అనుమతించాలని విన్న వించుకున్నారు. ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి విన్నపాన్ని, అభ్యర్థనను అంగీకరించారు. మరొక కథనము మేరకు 15 రోజుల వరకు వారి కోటలను కట్టడి చేసినట్లు గలదు. ఇతర కథనాలలో రోజులను గూర్చి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 357-361 ఘజ్వా బనూ నజీర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ల అనుమతితో బనూ నజీర్ యుద్ధంలో లభించిన యుద్ధ సంపద మొత్తాన్ని ముహాజిర్‌లలో పంచి పెట్టారు. ఆ సందర్భమును పురస్కరించుకొని హ్జరత్ అబూబకర్ రజి ఓ అన్సార్ సమాజమా! అల్లాహ్ తాలా మీకు ఉత్తమ ప్రతిఫలంను అందించుగాక! అని దుఆ చేశారు.

(సుబులుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

ఘజ్వా బదరుల్ మౌవూద్ ఈ యుద్ధం కూడ హిజ్రి 4వ సంవత్సరంలో జరిగింది. ఈ యుద్ధం జరుగడానికి గల కారణమేమనగా, అబూసుఫ్యాన్ బిన్ హరబ్ ఉహద్ యుద్ధం నుండి తిరిగి వెళ్ళుచున్న తరుణంలో అతడు చాలా గట్టిగా వచ్చే సంవత్సరం మనం బదరుస్సఫర్ ప్రాంతంలో కలుసుకుందాం. అక్కడే మనం యుద్ధం చేద్దాం అని అరిచాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇన్షా అల్లాహ్ అని అతనికి సమాధానం ఇవ్వుము అని హ్జరత్ ఉమర్ ఫారూఖ్ రజితో అన్నారు. ఆ తరువాత ఇరుపక్షాల వారు వెళ్ళిపోయారు. ఖురైషులు తిరిగి వచ్చి వారు చేసిన వాగ్దానంను గూర్చి మక్కా వారికి తెలిపారు. మక్కా మరియు మదీనాల మధ్యలో బదర్ అనే ప్రముఖ బావి ఉండేది. ఆ బావి సఫ్రా మరియు జారా అనే ప్రాంతాల మధ్యలో ఉన్నది. బదర్ మదీనాకు నైరుతి దిశలో 150 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. మూర్ఖత్వపు కాలంలో ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం జీ ఖాయిదా 1వ తేది నుండి 8వ తేది వరకు జాతర జరుగుతుంది. మొత్తానికి నిర్ణయిత గడువు సమీపిస్తున్నది. కాని అబూసుఫ్యాన్‌కు మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు ఇష్టం లేదు. అతనిలో భయం పట్టుకున్నది. నిర్ణయిత సమయానికి వారితో యుద్ధం జరుగకూడదని భావించసాగాడు. ముసల్మానులను భయభ్రాంతులకు గురి చేయుటకు అబూసుఫ్యాన్ హుజూర్ (స) తో యుద్ధం చేయుటకు ఒక పెద్ద సైన్యాన్ని తయారు చేస్తున్నట్లుగా, ఒక పెద్ద సైన్యాన్ని తీసుకొని వస్తున్న వార్త మదీనాతో పాటు అరబ్ నలుమూలల ప్రాంతాల వరకు చేరుకొనునట్లుగా నటించసాగాడు. (సుబులుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పుట 337, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)(ఇట్లస్ సీరత్ నబ్వీ (స) పుట 216, దారుల్ ఇస్లాం 1424 హిజ్రి)

మరొక కథనము మేరకు హ్జరత్ అబూబకర్ రజి మరియు హ్జరత్ ఉమర్ రజికూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్(స)! అల్లాహ్ తాలా తన ధర్మానికి విజయాన్ని చేకూర్చును. తన ప్రవక్త వైభవాన్ని చాటిచెప్పును. మనం జాతి ప్రజలతో వాగ్దానం చేశాము. మనం దానికి భిన్నముగా నడుచుకోవడానికి ఇష్టపడము. వారు అనగా అవిశ్వాసులు మనలను పిరికి వారిగా భావించుదురు. మీరు మీ వాగ్దానం మేరకు నడుచుకోండి. ఇందులోనే మనకు తప్పకుండా ప్రయోజనం చేకూరును అని విన్నవించుకున్నారు. వారి ఉత్సాహాన్ని చూసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ వార్త అనగా అబూసుఫ్యాన్ ఒక పెద్ద సైన్యాన్ని తయారు చేస్తున్నాడనే వార్త తెలియగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజిను మదీనాకు అమీర్‌గా నియమించారు. మరొక కథనము మేరకు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్‌ను అమీర్‌గా నియమించినట్లు గలదు. ఆపై తమ పతాకమును హ్జరత్ అలీ రజికు అప్పగించారు. అలా హుజూర్ (స) ముసల్మానులను వెంటతీసుకొని బదర్ ప్రాంతం వైపు బయలు దేరినారు. హుజూర్ (స) వెంట 1500ల మంది అనుచరులు ఉన్నారు. ముసల్మానులు బదర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జాతరలో కొనుగోలు అమ్మకాలు చేశారు. ఫలితముగా వారికి వ్యాపారంలో చాలా లాభం వచ్చింది. 8 రోజులు అక్కడే బస చేసిన తరువాత తిరిగి మదీనాకు చేరుకున్నారు.

(సుబులుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పుట 337, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)( అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 46, ఘజ్వాతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదరుల్ మవాఇద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2017)

అక్కడ నిర్వహించిన జాతరలో ముసల్మానులు వ్యాపారం కూడ చేశారు. ఒకవేళ యుద్ధం చేయవలసి వచ్చినచో చేయాలి. లేనిచో కనీసం వ్యాపారం చేసుకోనైన వద్దాం ఫలితముగా ముసల్మానులకు లాభం చేకూరుతుంది అని భావించారు. ఉహద్ యుద్ధంలో అబూసుఫ్యాన్ వచ్చే సంవత్సరం మళ్ళీ కలుద్దాం అని ముసల్మానులను హెచ్చరించాడు. దానిని గూర్చిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఈ వివరాలను హ్జరత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు వ్రాసారు: ఉహద్ యుద్ధం తరువాత యుద్ధ మైదానం నుండి తిరిగి వెళ్ళుచున్నప్పుడు అబూసుఫ్యాన్ ముసల్మానులతో చాలెంజ్ చేశాడు. వచ్చే సంవత్సరం బదర్ ప్రాంతంలో మేము మీతో యుద్ధం చేస్తాము. ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆ చాలెంజ్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. అందుకే తదుపరి సంవత్సరం అనగా హిజ్రి 4వ సంవత్సరం షవ్వాల్ నెల చివరిలో ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1500ల మంది అనుచరులతో కలసి మదీనా నుండి బయలు దేరినారు. ఆ సమయంలో హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను మదీనాకు అమీర్‌గా నియమించారు. మరోవైపు అబూసుఫ్యాన్ కూడ ఖురైష్‌కు చెందిన 2000ల మంది సైన్యంతో మక్కా నుండి బయలుదేరినాడు. ఉహద్ విజయం లభించిన కూడ మరియు తన వెంట చాలా పెద్ద సైన్యం ఉన్నాకూడ అతని మనస్సులో భయం పట్టుకున్నది. ఇస్లాంను నాశనం చేయాలనే సంకల్పాన్ని కల్గి ఉన్నాకూడ ఇంతకన్న పెద్ద సైన్యంను తయారు చేసుకోకుండానే ముసల్మానులతో యుద్ధం చేయకూడదని నిశ్చయించుకోసాగాడు. ఈ క్రమంలోనే అతడు మక్కాలోనే ఉన్న సమయంలోనే అన్య తెగకు చెందిన ఒక వ్యక్తి నయీం అనే పేరుగల వ్యక్తిని నీవు ఏదో ఒకటి చేసి, నిజమో, అబద్ధమో ఏదో ఒకటి చెప్పి ముసల్మానులను యుద్ధం కోసం రాకుండా అడ్డుకొమ్మని ప్రత్యేకముగా చెప్పి మదీనా వైపు పంపాడు. కావున ఆ వ్యక్తి మదీనాకు వచ్చి ఖురైష్‌ల తయారిని గూర్చి, వారి బలంను గూర్చి, వారి ఉత్సాహం, ఉద్రేకంలను గూర్చి కట్టుకథలను వినిపించి మదీనాలో ఒకవ ఆందోళనకరమైన వాతవరణాన్ని సృష్టించాడు. ఫలితముగా బలహీన విశ్వాసులు ఆ యుద్ధంలో పాల్గొనడానికి భయపడసాగారు. కాని ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరాలని ప్రోత్సహించడం, మరియు తమ ఉపన్యాసాలలో మనం అవిశ్వాసుల చాలెంజ్‌ను స్వీకరించి ఈ నిర్ణయిత సమయంలో బయలుదేరుతామని వాగ్దానం చేశాము. అందుకే మనం ఈ విషయంలో వెనుకడుగు వేయకూడదు. ఒకవేళ నేను ఒంటరిగా వెళ్ళవలసి వచ్చినా కూడ నేను వెళ్ళుతాను. ఆపై శత్రువుతో పోరాడుతాను అని ధైర్యాన్ని నింపారు. ఫలితముగా ప్రజలలో ఉన్న భయం మాయమైపోయింది. ఆ తరువాత ఎంతో ఉత్సాహం, ఉద్రేకంతో ముసల్మానులు హుజూర్ (స) యుద్ధానికి బయలు దేరినారు.

మొత్తానికి ఆ హ్జరత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1500ల అనుచరులతో కలసి మదీనా నుండి బయలు దేరినారు. మరోవైపు అబూసుఫ్యాన్‌కూడ 2000ల మంది సైన్యంతో మక్కా నుండి బయలుదేరినాడు. కాని దేవుని వ్యూహం ఎలా జరిగిందనగా, ముసల్మానులు తమ వాగ్దానం మేరకు నిర్ణయిత సమయంలో బదర్ ప్రాంతానికి చేరుకున్నారు, కాని ఖురైష్‌ల సైన్యం కొంత దూరం ముందుకు వచ్చి మక్కాకు తిరిగి వెళ్ళిపోయింది. ఆ ఘటన ఇలా చోటు చేసుకుంది. అబూసుఫ్యాన్‌కు

నయీం తన పనిలో సఫలీకృతుడు కాలేదని తెలియగానే అతని మనస్సులో భయం కల్గింది. అందువలన అతడు ప్రజలతో ఈ సంవత్సరం కరువు కాటకాలు ఉన్నాయి, ప్రజలు ఇబ్బందులలో ఉన్నారు. అందుకే ఇలాంటి పరిస్థితులలో యుద్ధం చేయడం సరికాదు, పరిస్థితులు చక్కబడిన తరువాత ఇంత కన్న ఎక్కువ ఏర్పాట్లు చేసుకొని ఏకంగా మదీనాపైనే దాడి చేద్దాం అని సాకును చూపుతూ మక్కాకు తిరుగు ప్రయాణమైనాడు. ఇస్లామీయ సైన్యం 8 రోజుల వరకు బదర్ ప్రాంతంలోనే ఉన్నది. పైగా అక్కడ ప్రతి సంవత్సరం జీ ఖాయిదా మాసపు ప్రారంభ రోజులలో జాతర నిర్వహించబడుతుంది. (దీనిని గూర్చిపైన పేర్కొనబడింది) కావున చాలా మంది అనుచరులు ఆ జాతరలో వ్యాపారం చేసి చాలా లాభాలను సంపాదించారు. వారు కేవలం ఆ 8 రోజుల వ్యాపారంలోనే తమ యుద్ధ సంపదనంతయు రెట్టింపు చేసుకున్నారు. జాతర ముగిసిన తరువాత కూడ ఖురైష్‌ల సైన్యం రాకపోవడంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి బయలుదేరి మదీనాకు తిరిగి వచ్చారు. ఖురైష్‌లు మక్కాకు తిరిగి వెళ్ళి మదీనాపై దాడులు చేయడం కోసం ఏర్పాట్లు చేసుకోసాగారు. అందుకే ఈ యుద్ధాన్ని బదరుల్ మౌహిద్ అని పిలుస్తారు. (సీరత్ ఖాతముస్సబియ్యీన్ (స) పుట 523-530)

ఘజ్వా బనూ ముస్తలిఖ్. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం షఅబాన్ మాసంలో జరిగింది. బనూ ముస్తలిఖ్ యుద్ధాన్ని ముర్రైసీ యుద్ధం అని కూడ పిలుస్తారు. (కితాబుల్ ముఘాజి లిల్ వఖ్దీ, సంపుటి 1, పుట 341, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013)(బనూ ముస్తలిఖ్ ఖుజాఆ తెగలోని ఒక భాగం. ఈ తెగవారు ముర్రైసి అనే ఒక బావి వద్ద ఉండేవారు. ఈ ప్రాంతం ఫురుఉ నుండి ఒక రోజు ప్రయాణ దూరంలో ఉన్నది. ఫురుఉ మరియు మదీనాల మధ్య సుమారు 96 మైళ్ళ దూరం గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, భాగం 2, పుట 48, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముర్రైసి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అల్ ముంజద్ బర్ద్ అనే పదం)

అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్టిలో బనూ ముస్తలిఖ్ యుద్ధం హిజ్రి 6వ సంవత్సరం జరిగింది. మూసా బిన్ ఉఖ్బా దృష్టిలో ఈ యుద్ధం హిజ్రి 4వ సంవత్సరం జరిగింది. వఖ్దీ మాత్రం ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరంలో జరిగిందని పేర్కొన్నారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు కూడ ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరంలోనే జరిగిందని పేర్కొన్నారు. మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు బనూ ముస్తలిఖ్ తెగవారు ముసల్మానులపై దాడి చేయాలనుకుంటున్నారు అని తెలియగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 5వ సంవత్సరం షహబాన్ మాసంలో 700ల మంది అనుచరులతో యుద్ధానికి బయలుదేరినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ల పతాకంను హజ్రత్ అబూబకర్ రజికు అప్పగించారు. మరొక కథనము మేరకు హుజూర్ (స) ముహాజిర్ల పతాకంను హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజికు ఇచ్చినట్లు గలదు. అన్సార్‌ల పతాకం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజికు అప్పగించారు.

(అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 4, పుట 169-170, ఘజ్వా బనూ ముస్తలిఖ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

ఇఫ్క్ ఘటనను గూర్చిన వివరణ ఈ విధముగా గలదు. బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో హజ్రత్ ఆయిషా బిన్త్ హజ్రత్ అబూబకర్ రజిపై దాంబికులు నిందలు మోపారు. ఈ ఘటన చరిత్రలో ఇఫ్క్ ఘటనగా పేర్కొనబడింది. సహి బుఖారిలో హజ్రత్ ఆయిషా రజి ఆ కథనాన్ని ఉల్లేఖించారు. ఈ కథనాన్ని ఒక అనుచరుడి ప్రస్తావనలో గతంలో కూడ తెలియజేయడం జరిగింది.

(జుమా ప్రసంగం 14 డిసంబర్ 2018, అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ జనవరి 4, 2019, పుట 6-7)

కాని ఇక్కడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హును గూర్చి ప్రస్తావన కొనసాగుచున్నది కావున ఇక్కడ కూడ ప్రస్తావించెదను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సమయమున తమ భార్యల మధ్య (చిట్టి) పోటీ వేయగా ఎవరి పేరు వచ్చునో వారిని తమ వెంట తీసుక వెళ్ళేవారు. కావున ఈ విధానం ప్రకారమే వారు ఒక యుద్ధానికి వెళ్ళ వలసి యుండగా వారు చిట్టీ వేశారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: చిట్టీలో ఎవరి పేరు వస్తుందో వారిని హుజూర్ (స) తమ వెంట తీసుకవెళ్ళేవారు. కావున హుజూర్ (స) ఒక యుద్ధంకోసం మా మధ్యలో చిట్టీ వేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చిట్టీ వేయగా హజ్రత్ ఆయిషా రజి తెలిపారు. అందులో నా పేరు వచ్చింది. కనుక నేను వారి వెంట వెళ్ళితిని. అప్పటికి ముసుగు ధరించు ఆదేశము అవతరించియుండెను. నేను పాల్కీలో కూర్చునే దానిని. పాల్కీతో సహా నన్ను ఎత్తుకొని తీసుకెళ్ళేవారు. ఇలాగే మేము ప్రయాణము చేసివుంటిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము ముగిసిన తర్వాత మేము తిరుగు ప్రయాణములో వుండగా మదీనాకు సమీపమునకు చేరినప్పుడు ఒక రోజు రాత్రి బయలు దేరుటకు వారు ఆదేశించిరి. బయలు దేరాలని ప్రజలు అంటుండగా నేను బహిర్భూమికి వెళ్ళితిని. తిరిగి నేను నా పాల్కీ వద్దకు రాగా ఝఫ్ఫార్ అనబడు నా నల్లటి వజ్రముల కంఠాభరణము పడిపోయినట్లు నేను చూసుకుంటిని. నా కంఠాభరణమును వెతుకుటకు నేను తిరిగి వెనక్కి వెళ్ళిపోగా వెతుకుటలో నాకక్కడ కొంత ఆలస్యమయ్యెను. నా ఒంటెను సిద్ధము చేయు వ్యక్తులు వచ్చి నా పాల్కీని ఎత్తుకొని నేను ప్రయాణించే నా ఒంటెపై పెట్టిరి. కాని పాల్కీ ఖాళీగా వుండెను.ఆ కాలంలో మహిళలు చాలా తేలికగా ఉండేవారు. తక్కువ బరువు ఉండేవారు. వారి శరీరంపై మాంసం అధికముగా ఉండేది కాదు. వాళ్ళు చాలా తక్కువగా అహారం తీసుకునేవారు. ప్రజలు పాల్కీని ఎత్తుకున్నప్పుడు అది తేలికగా ఉన్నదన్న విషయాన్ని గమణించలేక పోయారు. ఈ పాల్కీ తేలికగా ఉన్నదనే విషయాన్ని వారు గమణించలేకపోయారు. నాది పిన్న వయస్సు, కావున నేను చాలా సన్నగా వున్నందున నేను అందులోనే వున్నానని వారు భావించిరి. వారు ఒంటెను కూడ లేపి నడిపించి, వారు కూడ బయలు దేరిరి. నాకు నా కంఠాభరణము దొరికిన తరువాత నేను విడిది సైన్యం వద్దకు చేరుకునే సమయానికి సైన్యమంతా అక్కడి నుండి వెళ్ళిపోయినది. అక్కడ ఎవరు లేకుండిరి.

కనుక నేను నా స్వంత విడిది స్థలానికి కూడ వెళ్ళి వారు పాల్కీలో నేను లేనట్లు గమనించినప్పుడు వారే తిరిగి ఇక్కడి వస్తారని భావించి అక్కడే కూర్చొంటిని. ఇంతలోనే నాకు నిద్ర పట్టినది. సఫ్వాన్ బిన్ ముఅత్తల్ సుల్మీ జక్వాని సైన్యము వెనుక వచ్చేవారు. ఒక వ్యక్తిని ఆలస్యముగా రమ్మని నియమించేవారు. అలా వారు బస చేసిన ప్రాంతంలో ఏమైన సామాగ్రి పడిపోయినదా లేదా అని చూసుకునే వచ్చేవారు. వారు ఉదయం అక్కడ ఉన్నటువంటి డేరా వద్దకు వచ్చి అక్కడ నిద్రలో పడివున్న ఒకరిని చూసి , వారి వద్దకు చేరుకొనిరి. ముసుగు ధరించకు ముందు వారు నన్ను చూశారు కావున నన్ను చూడగానే వారు **ఇన్నా లిల్లాహ్** చదివిరి. వారు ఇన్నా లిల్లాహ్ చదవగా నేను మేల్కొంటిని. వారు తమ ఒంటె దగ్గరికి తీసుకొచ్చి కూర్చోబెట్టిరి. నేను దానిపై కూర్చొంటిని. వారు ఒంటె ముకుతాడు పట్టుకొని నడిచిరి. మధ్యాహ్నము ప్రజలు తమ తమ గుడారములలో విశ్రాంతి తీసుకొనుటకు సిద్ధమగుచుండగా మేము సైన్యము వద్దకు చేరుకొంటిమి.

అప్పుడు నాశనమయ్యేవారు నాశనమైరి. అనగా ఈ విషయము చూచి నిందలు మోపడం మొదలు పెట్టిరి. తప్పుడు విషయాలను హజ్రత్ ఆయిషా (రజి)కు అంటగట్టిరి. ఈ నిందకు కేంద్రబిందువుగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ నిలిచెను. మేము మదీనా చేరుకుంటిమి. అక్కడ నేను ఒక నెల రోజుల వరకు అనారోగ్యముతో బాధపడితిని. నింద గురించి ప్రజలు గుసగుసలాడుకుండిరి. నేను అనారోగ్యములో వున్నప్పుడు నాకు అనుమానం కలిగించిన విషయము ఏమనగా ఈ అనారోగ్యములో నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గతము మాదిరిగా నాతో చనువుగా వుండేవారు కాదు. వారు లోపలికి వచ్చి కేవలం అస్సలాము అలైకుమ్ అని, ఇప్పుడామె ఎలా ఉన్నదని మా తల్లిదండ్రలను అడిగి తెలుసుకునే వారు. ఈ నింద గురించి నాకు ఏమియును తెలియకుండెను. చివరికి నేను స్వస్థత పొంది ఆరోగ్యమును పొందాను. ఒకరోజు నేను ఉమ్మే మిస్తహ్‌తో కలిసి మనాసిహ్ ప్రాంతానికి బహిర్భూమికి వెళ్ళితిని. మేము రాత్రి వేళలోనే వెళ్ళేవారము. ఈ సంఘటన మేము మా ఇండ్లలలో, మా ఇంటి సమీపంలో మరుగుదొడ్లను నిర్మించని కాలం నాటిది. ఆ కాలంలో ప్రజలు బహిర్భూమికి బయటికి వెళ్ళేవారు. మహిళలు రాత్రివేళలో ఎటువైపు అంధాకారం ఉండునో అటువైపు బహిర్భూమికి వెళ్ళేవారు. మరుగుదొడ్లు నిర్మించనంత వరకు మేము కూడ ఇతర అరబ్ ప్రజల వలే రాత్రివేళలో బయటికి, అడవి ప్రాంతానికి బహిర్భూమికి వెళ్ళేవారము. ఒక రాత్రి ఉమ్మే మిస్తహ్ బిన్ అబి రహమ్‌తో కలిసి నేను బహిర్భూమికి వెళ్ళితిని. ఇంతలోనే ఆమెకు ఆమె కొంగు తగలడం వలన తట్టు తగిలెను. మిస్తహ్ దురదృష్టుడని ఆమె అప్పుడనెను. నీవెంత చెడుగా మాట్లాడినవని నేనన్నాను. బదర్ యుద్ధములో పాల్గొన్న వ్యక్తి గురించి నీవిలా మాట్లాడుతావా అని నేనంటిని. ప్రజలు నిందించుచున్న విషయమును నీవు వినలేదా ఓ అమాయక అమ్మాయి అని ఆమె బదులిచ్చెను. ఇటువంటి ఆరోపణ నీపై చేయబడుచున్నదని అప్పుడామె తెలిపెను. అనారోగ్యము నుండి ఇప్పుడిప్పుడే స్వస్థత కలిగినను బలహీనత వుండెను. ఇది విని నా వ్యాధి ముదిరెను.

నేను ఇంటికి తిరిగి రాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చి అస్సలాము అలైకుమ్ అని ఇప్పుడు నీవెలా వున్నావని అడిగిరి. నా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళుటకు నాకు అనుమతి ఇవ్వగలరని నేను కోరితిని. నేను నా తల్లిదండ్రుల వద్దకు చేరుకొని ప్రజలు ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని భావించాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. అప్పుడు నేను మా పుట్టింటికి చేరుకొని ప్రజలు నా గురించి ఏమి మాట్లాడుకుంటున్నారని నేను నా తల్లిని అడిగితిని. ఓ బిడ్డా! ఈ విషయము వలన నీవు బాధపడకు. ఒక వ్యక్తికి అందమైన భార్య వుండగా, అతడు ఆమెను

ప్రేమించుచుండగా, అతనికి ఇతర భార్యలు కుడ వున్నప్పుడు ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం చాలా అరుదు. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. నేను ఆ రాత్రి ఎలా గడిపినాననగా ఉదయం వరకు నా కన్నీళ్ళు ఆగలేదు. రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు. నేను రోధించుచుంటిని.

నేను ఉదయం లేవగా తన భార్య గురించి అలీ బిన్ తాలిబ్, ఉసామ బిన్ జైద్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిపించిరి. దైవ సందేశం అందుటలో ఆలస్యమయ్యేను కావున తన భార్య విషయంలో వారిని సలహా అడుగుటకు వారిద్దరిని పిలిచిరి. అనగా నిందారోపణలు ఉన్నందునా భార్యను నిఖాలో ఉంచుకోవాలా? లేదా? అని నిర్ణయించుటకు వారిని పిలిపించిరి. అందుకు ఉసామా(రజి) ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి పవిత్ర సతీమణుల పట్ల ఉన్న అభిమానం, గౌరవం వలన అందుకు అనుగుణముగానే సలహా ఇచ్చిరి. అనగా ఉసామా ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఆయిషా మీ భార్య. అల్లాహ్ ప్రమాణముగా ఆమెలో మేము సర్వము మంచి తప్ప ఎలాంటి లోపము చూడలేదు.

కాని అలీ బిన్ అబి తాలిబ్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తఆలా మీకు ఏమియును తక్కువ చేయలదు. హజ్రత్ అలీ (రజి) స్వభావం కొంత ఉడుకు స్వభావం. అందుకే వారు ఇలాంటి సలహానిచ్చారు. ఆమె కాక ఇంకా ఎందరో స్త్రీలున్నారు. అనంతరం ఆయిషా గురించి ఆమె సేవకురాలిని అడగండని కూడ హజ్రత్ అలీ అనిరి. కనుక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బరీరహ్‌ను పలిపించి ఓ బరీరహ్! నీవు అనుమానము కలిగించే ఏదేని విషయము ఆమె (హజ్రత్ ఆయిషా)లో చూచితివా? అని అడిగిరి. అందుకు బరీరహ్ లేదని సమాధానమిచ్చిరి. మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా ఆమే పిన్న వయస్కురాలు, పిండిని బయటపెట్టి నిద్రపోయేవారు, ఈ విషయంలోనే కొంచం నిర్లక్ష్యం వహించేవారు, వారికి ఎంత గాఢంగా నిద్రవచ్చేదనగా ఇంట్లో ఉన్న మేకలు వంటిట్లోకి వచ్చి పిండి తినివెళ్ళిపోయేవి. గాఢమైన నిద్రరావడం అనేది లోపము కాదు, ఇదొక బలహీనత మాత్రమే. ఇంతకు మించి నేను హజ్రత్ ఆయిషాలో ఎలాంటి లోపము చూడలేదని బదులిచ్చెను. ఈ విషయము విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌ను గూర్చి అనుచరులతో పిర్యాదు చేసిరి. ఎందుకనగా అతడే ఈ నిందారోపణను వ్యాపింపజేసెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నన్ను నా భార్య విషయములో బాధకు గురి చేసిన వ్యక్తిని ఎవరు అదుపు చేయగలరు?. నా భార్య గురించి మంచి తప్ప మరే విషయము నాకు తెలియదు. పైగా వారు ఎలాంటి వ్యక్తిపై నిందమోపారనగా ఆ వ్యక్తిలో కూడ నేను మంచిని తప్ప చెడును ఎన్నడు చూడలేదు. అనగా హజ్రత్ ఆయిషా (రజి)ను ఏవ్యక్తిని గూర్చి నిందారోపణ చేశారో వారు ఎప్పుడు వచ్చిన నాతోనే నా ఇంటికి వచ్చేవాడు. సమాధానముగా హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ నిలబడి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఈ నింద మోపిన వ్యక్తితో నేను ప్రతీకారము తీర్చుకుంటాను. అతడు ఔస్ తెగకు చెందినను లేక మా సోదరుల తెగ ఖజ్‌రజ్ తెగకు చెందినను నేను అతని తల నరుకుదును. లేదా మీరు ఆదేశించిన విధముగా మేము నడుచుకొందుము. బదులుగా సాద్ బిన్ ఉబాదహ్ నిలబడి ఇట్లనిరి. నీవు తప్పుగా మాట్లాడినావు. అల్లాహ్ ప్రమాణము! నువ్వు అతణ్ణి హతమార్చకూడదు, నువ్వు హతమార్చలేవు కూడ. ఫలితముగా రెండు తెగల ప్రజలు కోపోద్రిక్తులై పరస్పరం వాదులాడిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతింపజేయగా వారు కూడ శాంతించిరి.

హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. నేను రాత్రింభవళ్ళు ఏడ్చితిని. నా కన్నీరు ఆగకపోయేది, నాకు నిద్ర కూడ రాకపోయేది. నా తల్లిదండ్రులు నా వద్దకు వచ్చిరి. నేను రెండు రాత్రులు, ఒక పగలు ఏడుస్తూనే కూర్చున్నాను, నేను ఏడ్చిన ఏడుపుకు బహుశా నా కాలేయం ఎండిపోయి ఉండవచ్చును, ఇక నేను చనిపోతానేమో అనే అనుమానం కూడ నాకు కల్గినది. వారివురు అనగా నా తల్లిదండ్రులు నా ప్రక్కకు వచ్చి కూర్చోని ఉన్నారు. నేను ఏడుస్తూనే ఉన్నాను. ఇంతలోనే ఒక అన్సారి మహిళ లోపటికి వచ్చుటకు అనుమతి అడిగెను. నేను ఆమేకు అనుమతి నిచ్చితిని. ఆమే లోనికి వచ్చి నాతో పాటు ఏడవడం ప్రారంభించినది. మేము ఇలాగే వుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ ఇంటి లోనికి వచ్చి కూర్చొనిరి. నింద మోపబడినప్పటి నుండి వారు నా వద్ద కూర్చోలేదు. దూరంగా కూర్చోని ఆరోగ్యమును గూర్చి తెల్సుకొని వెళ్ళిపోయేవారు, లేదా సేవకురాలిని అడిగి తెలుసుకొని వెళ్ళిపోయేవారు. కాని ఆ రోజు వచ్చి నా ప్రక్కకు కూర్చొనిరి. అలా ఒక నెల రోజులు నిరీక్షించిరి. కాని నా గురించి వారికి సువార్తవాణి అందలేదు. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. వారు తషహ్హుద్ చదివి ఇట్లనిరి. ఆయిషా! నీ గురించి నాకీ విషయము తెలిసినది. మొదటిసారిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి)కు ఈ విషయమును గూర్చి తెల్పిరి. ఒకవేళ నీవు నిర్ధోషిరాలైనచో అల్లాహ్ తఆలా తప్పక నిర్ధోషిరాలని తెలుపును. లేక నీతో తప్పు జరిగినచో అల్లాహ్ తఆలాతో క్షమాపణ యాచించుము. అతని వద్ద పశ్చత్తాప పడుము. ఎందుకనగా దాసుడు తన పాపమును అంగీకరించుచు పశ్చత్తాప పడినప్పుడు అల్లాహ్ తఆలా అతణ్ణి కరుణించును.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాట ముగిసిన తర్వాత నేను నా తరపున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాధానము చెప్పాలని నా తండ్రితో అనగా వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణము! నేను రసూలుల్లాహ్ కు ఏమి సమాధానమివ్వాలో నాకు తెలియదు. అనంతరం నేను నా తల్లికి చెప్పగా వారు కూడ ఇదే సమాధానమిచ్చిరి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. నేను పిన్న వయస్కురాలిని. ఆ సమయంలో ఖుర్‌ఆన్ మజీద్ బోధనలను గూర్చి అవగాహన నాకు సరిగా లేకుండెను. అయినా కూడ నేను ఈ విధముగా సమాధానమిచ్చాను. దేవుని ప్రమాణం! ప్రజలు నా గురించి ఏమని మాట్లాడు కుంటున్నారో ఆ విషయం మీకు తెలుసుననే విషయం నాకు తెలుసు. ఆ మాటలు మీ మనస్సులో నిలిచిపోయాయి. అవి నిజమేనని కూడ మీరు భావించి ఉండవచ్చును. కావున ఒకేవేళ నిశ్చయముగా నేను నిర్ధోషిరాలినని అల్లాహ్‌కు తెలుసు కనుక నేను నిర్ధోషిరాలినని మీతో చెప్పినచో నేను నిజమే చెప్పినానని మీరు నమ్మరు. ఎందుకనగా ఈ విషయం చాలా బాగా ప్రచారంలోకి వచ్చింది. బహుశా నేను సత్యవంతురాలిని కాకపోవచ్చునని ప్రజలు కూడ గుసగుసలాడు కొనుచున్నారు. కావున నేను నిర్ధోషిరాలినని అల్లాహ్‌కు తెలుసు అయినను నేను ఈ విషయమును ఒప్పుకొన్నచో నేను నిజమే చెప్పుచున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని మీరు నమ్మేదరా?. నేను చెప్పునదే సత్యమని మీరు విశ్వసించుటకు సిద్ధముగా ఉన్నారా?.

అల్లాహ్ ప్రమాణము! నాకు మీకు సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఎదురైన విషయములో యూసుఫ్ తండ్రి సామెత తప్ప మరేమి నాకు తోచడం లేదు. వారిట్లని వుండిరి. సహనము పాటించుటయే మంచిది. అల్లాహ్‌తోనే సహాయము కోరవలెను. హజ్రత్ యాకూబ్ (అ) యూసూఫ్ సోదరులతో మీరు చెప్పుచున్న విషయంలో నిజానిజాలు తెలుసుకొనుటకు అల్లాహ్‌నే సహాయ సహకారములు అందించమని కోరవలెను.

ఈ విషయం తెల్పిన అనంతరం నేనొక ప్రక్కకు జరిగి నా పరుపుపై కూర్చొంటిని. అల్లాహ్ తఆలా నా నిర్ధోషిత్వము గురించి తెలుపునని నేను ఆశించుచుంటిని. హజ్రత్ ఆయిషాకు తెలుసు ఆమే నిరపరాధి అని, పైగా అల్లాహ్ తాలా కూడ తన నిర్ధోషిత్వాన్ని బహిర్గతం చేయునని కూడ తెలుసు. కాని పరిస్థితి ఈ స్థాయికి చేరునని ఊహించలేకుండిరి. నా నిర్ధోషిత్వాన్ని నిరూపించుటకు అల్లాహ్ తాలా దైవవాణిని అవతరించ వలసి వచ్చుననే విషయం ఆలోచించుకోలేకుండిరి. నా గురించి ఖుర్‌ఆన్ మజీద్‌లో ప్రస్తావించడం అనే ఆలోచనను నేను ఎన్నడు ఆలోచించలేదు. పైగా నేను ఈ స్థాయికంటే చిన్నదానిని. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రపోయినప్పుడు అల్లాహ్ తాలా స్వప్నం ద్వారా నా నిర్ధోషిత్వాని తెలుపునని భావించుకొంటిని. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. దేవుని ప్రమాణం! వారు కూర్చున్న చోట నుండి ఇంకా కదలక ముందే, కుటుంబ సభ్యులలో ఎవరు కూడ బయటికి వెళ్ళక ముందే వారిపై సువార్తవాణి అవతరించెను. సువార్త వాణి సమయంలో వారికి కలిగే బాధ వారికి కలుగుచుండెను. ఆ సమయంలో వారికి ఎంతగా చెమటలు వచ్చుననగా నిండు చలి కాలంలో కూడ వారికి చెమటలు ముత్యాల్లాగా మెరిసిపోతు జారుతుండేవి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి సువార్తవాణి స్థితి ముగియగానే వారు చిరు నవ్వు చిందించుచుండిరి. వారు మొదట మాట్లాడడిన మాట, ఆయిషా! అల్లాహ్ నువ్వు నిర్ధోషిరాలని తెలిపినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుము. లేచి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళుమని అప్పుడు నా తల్లి నాతో అనెను. నేనిట్లంటిని. అల్లాహ్ ప్రమాణము! నేను వారి వద్దకు వెళ్ళనే వెళ్లను. అల్లాహ్‌కు తప్ప మరెవరికి కృతజ్ఞతలు తెలుపను. అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేసెను. ఇన్నల్లజీనా జాఊ బిల్ ఇఫ్‌కి ఉస్బతున్ మిన్‌కుం (అన్నూర్:12) అనగా నిందమోపిన వారు మీలోనే ఒక వర్గమని అల్లాహ్ తఆలా సువార్త వాణి అందించెను. అల్లాహ్ తాలా నా నిర్ధోషిత్వాన్ని నిరూపించుటకు ఈ సూక్తిని అవతరింపజేసినప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. దేవుని ప్రమాణం! ఆయిషాపై నిందమోపిన మిస్తహ్‌కు ఇకపై నేను ఎలాంటి ఖర్చులు చెల్లించి ఆదుకోనను అని అనిరి. తన సమీప బంధువు అయినందున హజ్రత్ అబూబకర్ (రజి) వారి ఖర్చులను భరించుచుండిరి. కాని అల్లాహ్ తాలా అన్నూర్ అధ్యాయమునకు చెందిన సూక్తిని అవతరింపజేసెను. ఆ సూక్తి ఈ విధముగా గలదు. వలా యాతలి ఉలుల్ ఫజ్‌లి మిన్‌కుం వస్సఅతి అన్ య్యూతూ ఊలిల్ ఖుర్‌బా వల్ మసాకీన వల్ ముహాజిరీనా ఫి సబీలిల్లాహి వల్ యఅఫూ వల్ యస్‌ఫహూ అలా తుహిబ్బునా అన్‌యఘ్ ఫిరుల్లాహు లకుం వల్లాహు ఘఫూరు

(రహీం (అన్నూర్: 23) అనగా మీలో ఘనతగలవారు, ధనికులు తమ బంధువులకు గాని, బీదవారికి గాని అల్లాహ్ మార్గములో ప్రస్థానము చేయువారికి గాని ఏమియును ఇవ్వమని ప్రమాణము చేయరాదు. వారు క్షమించవలెను. చూసిచూడనట్లు వ్యవహరించవలెను. అల్లాహ్ వరములు మీకు ఇవ్వవలెనని మీరు కోరరా? అల్లాహ్ గొప్ప వరప్రదాత, పరమ కారుణ్యమూర్తి.

అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఎందుకు కాదు. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా నా పాపాలను క్షమించాలని, వాటిని కప్పి పుచ్చాలని, నన్ను మన్నించాలని నేను తప్పకుండా కోరుకుంటున్నాను అని తెలిపెను. ఆ తరువాత మిస్తహ్‌కు చెల్లించునట్టి ఖర్చులు చెల్లించడం జరిగినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్‌ను కూడ నా గురించి అడిగి తెలుసుకునేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనేవారు. జైనబ్! నీవు చూసిన ప్రకారముగా నీవు ఏమి చెప్పగలవు?. అందుకు వారు ఇట్లనేవారు. ఓ రసూలుల్లాహ్! నేను నా చెవులను, నా చూపులను కాపాడుకోదలిచాను. నేను ఆయిషాను పవిత్రురాలిగానే చూశాను. పైగా నా కన్నులను, చెవులను పవిత్రముగానే భావించుచున్నాను, ఇకపై కూడ పవిత్రముగానే కాపాడుకొందును. నేను తప్పుడు విషయాలను మాట్లాడను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. ఈ జైనబ్ (రజి)యే నాతో పోటా పోటి పడేవారు. అల్లాహ్ తాలా వారి పవిత్ర ఆలోచనల వలన వారిని కాపాడెను కాని వారి సోదరి హమ్నా బిన్త్ జహష్ మాత్రం దాంబికుల వర్గంలో చేరి తననుతాను నాశనం చేసుకున్నది. అనగా నిందారోపణ చేసిన వారితో కలిసిపోయినది. ఫలితముగా వారి వలే నాశనమైపోయినది. (సహి బుఖారి కితాబుల్ షఅదాత్, బాబ్ తఅదీలున్నిసా, బఅజు హున్న బఅజన్ హదీస్ సంఖ్య 2661)

ఇది సహి బుఖారికి చెందిన పెద్ద కథనము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " అల్లాహ్ తాలా తన సుగుణాలలో ప్రత్యేకించుకున్న విషయమేమనగా వఈద్ భవిష్య వాణులను ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం, దుఆ మరియు దాన ధర్మాల ద్వారా దూరం చేస్తాడు. అదే విధముగా మానవునికి కూడ అతడు ఈ సుగుణాలను అలవర్చుకొమ్మని నేర్పినాడు. పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల ద్వారా తెలియునదేమనగా హజ్రత్ ఆయిషా రజిను గూర్చి దాంబికులు కేవలం ఈర్ష్యతోటి వాస్తవానికి భిన్నముగా నిందను మోపారు. ఆ నిందారోపణను చర్చించు విషయంలో కొందరు సాధారణ మనస్థత్వం గల అనుచరులు కూడ పాల్గొన్నారు. ఒక అనుచరుడు హజ్రత్ అబూబకర్ రజి ఇంటి నుండి రెండు పూటలా రొట్టెలను భుజించేవారు. హజ్రత్ అబూబకర్ రజి అతని తప్పిదం వలన అతని అట్టి చేష్టలకు శిక్షగా అతనికి ఇకపై రొట్టెలను ఇవ్వను అని వఈద్ పరంగా ప్రమాణం చేశాడు. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. వల్ యాఅఫూ వల్ యస్ఫహూ అలా తుహిబ్బూన అన్‌యఘ్ ఫిరల్లాహు లకుం వల్లాహు ఘఫూరు(రహీం (అన్నూర్:23) అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి తన ప్రయాణంను తెంచుకున్నారు. ఆపై గతంలో మాదిరిగానే అతనికి రొట్టెలను ఇచ్చేవారు. " హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఈ కారణం చేతనే ఇస్లామీయ సుగుణాలలో భయపెట్టుటకై ఏదేని ప్రమాణం చేసినచో దానిని తెంచుకోవడం కూడ ఉన్నత సుగుణాలలో ఒకటి. ఉదా॥ ఒకవేళ ఎవరైన తమ సేవకున్ని శిక్షించుటకు అతనికి తప్పకుండా 50 చెప్పుదెబ్బలు కొడతాను అని ప్రమాణం చేసినచో అతడు క్షమాపణలు కోరినచో ప్రాధేయపడినచో అతనిని క్షమించి వేయడం కూడ ఇస్లాం సాంప్రదాయమే. మానవులు కూడ మాదవుని వలే మారిపోవాలి. కాని మంచి కోసం చేసిన వాగ్దానాన్ని వదిలివేయకూడదు. అలా వాగ్దానంను వదిలి వేసినచో ప్రశ్నించబడుతారు. శిక్షించుటకు చేసిన వాగ్దానాన్ని వదిలి పెట్టవచ్చును. " (బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 181, అనుబంధం)

వాగ్దానం మరియు శిక్షించు అంశంలు వేరే శీర్షికకు చెందినవి. గతంలో కూడ వీటిని గూర్చి తెలియజేయడమైనది.

మొత్తానికి ఇప్పుడు అహ్‌జాబ్ యుద్ధంను గూర్చి ప్రస్తావించెదను. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం షవ్వాల్ మాసంలో జరిగింది. మక్కాకు చెందిన ఖురైష్‌లు మరియు ముసల్మానుల మధ్య జరిగిన మూడవ పెద్ద యుద్ధమే అహ్‌జాబ్ యుద్ధం అని పిలువబడుతుంది. ఎందుకనగా ఖురైష్‌లు మరియు ఖైబర్‌లో ఉన్నటు వంటి యూదులు ఇంకా మరికొన్ని తెగలవారు కూడ ఒక కూటమిగా మారి మదీనాపై దాడి చేయుటకు వచ్చారు. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ యుద్ధంను అహ్‌జాబ్ అని పిలుచుకోవడం జరిగింది. అనగా అహ్‌జాబ్ యుద్ధం.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు చెందిన బనూ నజీర్ తెగవారిని వెళ్ళగొట్టగా వారు ఖైబర్‌లో తలదాచుకున్నారు. వారిలోని ప్రముఖులు, ముఖ్యులు మక్కాకు వెళ్ళారు. వారు ఖురైష్‌లను సమావేశ పరిచారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడాలని వారిలో ఉత్తేజాన్ని నింపారు. వారు ఖురైష్‌లతో ఒక ఒప్పందాన్ని కూడ కుదుర్చుకున్నారు. అందరు హుజూర్ (స)తో యుద్ధం చేయడానికి ఏకీభవించారు. అందుకోసం వారు ఒక సమయాన్ని కూడ నిర్ణయించుకున్నారు. బనూ నజీర్ కు చెందిన ఆ ప్రజలు ఖురైష్‌ల నుండి ఘత్ఫాన్ మరియు సులైమ్ తెగల వారి వద్దకు చేరుకున్నారు. వారితో కూడ ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత వారు అక్కడి నుండి కూడ బయలు దేరినారు. ఖురైష్‌లు యుద్ధానికి సిద్ధమైయ్యారు. వారు అనేక తెగలవారిని, మరియు అరబ్‌కు చెందిన వారి మిత్రపక్షాలను ఏకం చేయగా వారందరు 4వేల మంది అయ్యారు. వారందరికి అబూసుఫ్యాన్ బిన్ హర్బ్ నాయకత్వం వహించాడు. మార్గమధ్యలో ఇతర తెగల వారు కూడ కలిసారు. అలా వారి మొత్తం సైన్యం 10వేలకు చేరింది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వారు మక్కా నుండి బయలు దేరిన విషయం తెలిసింది. వెంటనే హుజూర్ (స) అనుచరులను సమావేశ పరిచారు. ఆ అనుచరులకు శత్రువులను గూర్చి వివరిస్తూ ఈ విషయంలో ఏమి చేయాలి అని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు హజ్రత్ సల్మాన్ ఫార్సి రజిపెద్ద పెద్ద గోతులు తీయాలని సలహా ఇచ్చారు. ముసల్మానులకు కూడ ఆ సలహా నచ్చింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మదీనా ఉత్తర దిశలో మైదానం ఖాళిగా ఉన్నది. మిగిలిన మూడు దిశలలో ఇంట్లు, తోటలు మొ॥ ఉన్నవి. వాటి నుండి శత్రువులు అంత తేలికగా దాడి చేయలేరు. కావున ఆ ఖాళి మైదనంలోనే పెద్ద పెద్ద గుంతలు త్రొవ్వి నగరాన్ని కాపాడుకునే ఏర్పాట్లు చేశారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు వేల ముసల్మానులతో కలసి పెద్ద పెద్ద గుంతలు త్రవ్వడం ప్రారంభించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ముసల్మానులలో ఉత్సాహాన్ని నింపడం కోసం ఇతర అనుచరుల వలే గుంతలు త్రవ్వసాగారు. మొత్తానికి 6 రోజుల వ్యవధిలో గుంతలు త్రవ్వారు. ఆ గుంత పొడుగు సుమారు 6వేల గజాలు లేదా మూడున్నర మైళ్ళ దూరం ఉంటుంది. (అత్తబ్ఖాతుల్ కిబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పుట 50-51, ఘజ్వతు రసూలుల్లాహ్ అల్ ఖందఖ్.. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2007)(ఇట్లస్ సీరత్ నబ్వీ (స) పుట 278, దారుస్సలాం హిజ్రి 1424)

హజ్రత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు. గుంతలు త్రవ్వుచున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి తమ దుప్పటిలో మట్టిని మోసేవారు. హుజూర్ (స) కూడ ఇతర అనుచరులతో కలసి గుంతలు త్రవ్వే కార్యక్రమములో పాల్గొన్నారు. తద్వారా నిర్ణయిత సమయంలో గుంతలు పూర్తి కావాలని భావించారు. (అల్ ఖలీఫతుల్ అవ్వల్ అబూబకర్ సిద్దీఖ్ రజి దక్తూర్ అలీ ముహమ్మద్ సలాబి, పుట 65-66, ఫిల్ ఖందఖ్ వ బనీ ఖురైజా, దారుత్ మఅరుఫతు బెహ్‌రూత్ 2006)

గుంతలు త్రవ్వే కార్యక్రమములో ఏ ముసల్మానుడు కూడ వెనుకంజ వేయలేదు. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలకు తట్టలు దొరకనప్పుడు వారు త్వరగా పని పూర్తి చేయుటకు తమ దుప్పటితో మట్టిని మోసేవారు. వారు ఇరువురు ఏ పనిలోకూడ, ఏ ప్రయాణంలో కూడ, ఏ కష్టంలో కూడ ఒకరి నుండి మరొకరు వేరుకాలేదు. (సుబూలుల్ హుదా వ రిషాద్ సంపుటి 4, పుట 365, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుంతలు త్రవ్వేకార్యక్రమములో చాలా కష్టాలను ఎదుర్కొన్నారు. అప్పుడప్పుడు గడ్డపారతో త్రొవ్వేవారు. అప్పుడప్పుడు పారతో మట్టిని ఎత్తేవారు. అప్పుడప్పుడు తట్టతో మట్టిని బయటికి పారవేసేవారు. ఒకరోజు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా నీరసంగా ఉండెను. హుజూర్ (స) కొంత సమయం కూర్చొని విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత తన ఎడమ వైపు ఉన్న ఒక రాయికి ఆనుకొని కూర్చొగా హుజూర్ (స)కు నిద్ర పట్టింది. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలు హుజూర్ (స) తల వైపు నిలబడి హుజూర్ (స)కు ఎక్కడ నిద్రకు భంగం కల్గుతుందో అని ఆలోచించి అక్కడి నుండి ప్రజలు నడవకుండా దూరంగా పంపేవారు. (సుబూలుల్ హుదా వరిషాఅద్, సంపుటి 4, పుట 367, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

ఖురైష్ మరియు వారి మిత్ర పక్షం కలసి సుమారు 10వేల మంది సైన్యంతో మదీనాలోని ముసల్మానులను ముట్టడి చేయగా, ఆ ముట్టడి సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ముసల్మానుల ఒక సైన్యానికి నాయకత్వం వహిస్తున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఎక్కడైతే నిలబడి సైనిక బాధ్యతలను నిర్వహించారు తరువాత కాలంలో అక్కడ ఒక మస్జిద్‌ను నిర్మించి దానికి మస్జిద్-ఏ- సిద్దీఖీ అని నామకరణం చేశారు. (సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి, అల్ హాజ్ హకీం గులాం నబీ, పుట 41, ప్రచురణ ఆర్ ఆర్ ప్రింటర్స్ లాహోర్2010)

వీరి ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. ఇప్పుడు నేను కొంత మంది మృతుల వివరాలను తెలియజేస్తాను. మొదటి ప్రస్తావన ముకర్రమా ముబారకా భేగం గారిది. వీరు ముఖ్తార్ అహ్మద్ గోందల్ గారి శ్రీమతి. జనవరి

11వ తేదిన 93 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన చౌద్రి గులాం ముహమ్మద్ గోండల్ గారి కోడలు. ఎంతో ఉత్సాహంగా జమాఅత్‌కు సేవలందించేవారు. తమ గ్రామమైన చక్99 ఉత్తర ప్రాంగణానికి సదర్ లజ్నా గా కూడ కొనసాగారు. నమాజ్‌లు, ఉపవాసాలను పాటించేవారు. పేదల పెన్నిధి, స్వచ్ఛమైన స్వభావంగల మహిళ. జీవితమంతయు పిల్లలకు, పెద్దలకు ఖుర్ఆన్ షరీఫ్‌ను నేర్పించు భాగ్యమును పొందారు. వీరు వసియ్యత్ చేశారు. వీరి గుర్తుగా 5 గురు కుమారులు, 3గురు కుమార్తేలు గలరు. వీరి ఒక కుమారుడు ఇఫ్తికార్ అహ్మద్ గోండల్ గారు సేరలేవన్‌లో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. ఫవాద్ అహ్మద్ మురబ్బి గారు ఈ మురబ్బి గారికి అల్లుడు. వీరే గాకుండా వారి కుటుంబంలో మనుమలు, మనుమరాళ్ళలో మురబ్బీలు మరియు జీవిత సమర్పితురాల్లు కూడ ఉన్నారు. అల్లాహ్ తాలా మృతురాలిని మన్నించుగాక! వారిని కరుణించుగాక! వారి స్థాయి అంతస్తులను పెంచుగాక!. వారి దుఆలను వారి వారసుల హక్కున స్వీకరించుగాక!.

రెండవ ప్రస్తావన మీర్ అబ్దుల్ వహీద్ గారిది. వీరు జనవరి 13వ తేది రాత్రిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి వయస్సు 58 సంవత్సరాలు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్‌వారి ముత్తాత మీర్ అహ్మద్ దీన్ గారి ద్వారా వచ్చింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి కాలంలో 1911లో వారి ముత్తాత అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారి కాలంలో వారి కుటుంబంలో వారొక్కరే అహ్మదీయులు. అదే విధముగా వారి తల్లి తరుపున చూసినచో వారి తల్లి తండ్రిగారైన హజ్రత్ షేక్ అల్లాహ్ భక్ష్ ఆఫ్ బనూ రజిగారి ద్వారా వచ్చింది. అబ్దుల్ వాహిద్ గారి తాతా గారి పేరు అబ్దుల్ కరీం గారు. వారికిప్రచారం చేయాలనే కుతూహలం ఎక్కువగా ఉండేది. అందుకే వీరి తాతా గారు పేషావర్‌లో మౌల్వీ అబ్దుల్ కరీం పేరుతో ప్రాచుర్యంను పొందారు. స్వయముగా పుస్తక పఠనం చాలా చేసేవారు. స్వయముగా ఒక గ్రంథాలయమును కూడ ఏర్పాటు చేసుకున్నారు. 1974లో అసెంబ్లిలో ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారి నాయకత్వంలో చర్చలు కొనసాగుచున్నప్పుడు వారికి కొన్ని పుస్తకాలు అవసరం వచ్చెను. అవి వీరి గ్రంథాలయంలో లభించాయి. వారి బావ గారు ఈ విధముగా తెలిపారు. సెప్టెంబర్ 9, 2020న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించారనే తప్పుడు ఆరోపణతో సీ-295 క్రింద మీర్ అబ్దుల్‌వహీద్ గారి కుటుంబానికి వ్యతిరేకముగా నేరంను మోపడం జరిగింది. ముల్లాలు మరియు సాధారణ ప్రజలు వారి ఇంటిని ముట్టడి చేశారు. కాని పోలీస్ వారు ఏదో ఒక విధముగా వారి కుటుంబాన్ని అక్కడి నుండి వేరేచోటుకు మార్చారు. అక్కడి నుండి రావల్‌పిండికి చేరుకున్నారు. ఆ తరువాత కొన్ని రోజుల తరువాత పోలీస్‌లు రావల్‌పిండిలోని వారి ఇంటికి రాత్రివేళ చేరుకోని వీరి కుమారుడైన అబ్దుల్ మజీద్‌ను అరెస్ట్ చేశారు.

అల్లాహ్ తాలా మీర్ అబ్దుల్ వహీద్ గారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెను అనుగ్రహించాడు. వారి ఒక కుమారుడు ఇప్పుడు ప్రస్తావించిన అబ్దుల్ మజీద్‌గారిని పోలీస్ అరెస్ట్ చేశారు. ఇప్పటికి దైవ ఖైదిగానే ఉన్నారు. జైలులోనే ఉన్నారు. వారి తండ్రి మృతి సమయంలో కూడ వారు పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా మృతున్ని మన్నించుగాక!, కుటుంబ సభ్యులకు సహనం మరియు ధైర్యాన్ని ప్రసాదించుగాక!. దైవ ఖైదిగా ఉన్నటువంటి కుమారుడి వయస్సు సుమారు 20 సంవత్సరాలు. అల్లాహ్ తాలా వారిని కూడ త్వరగా విడుదల చేయించుగాక!.

మూడవ ప్రస్తావన సయ్యద్ వఖార్ అహ్మద్ అమెరికా గారిది. జనవరి 17వ తేదిన 58 సంవత్సరాల వయస్సులో గుండెపోటుతో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వఖార్ అహ్మద్ గారి శ్రీమతి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారి ముని మనుమరాలు. వారి మనుమడి కుమార్తే. మరియు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ రజి గారి మనుమరాలి కుమార్తే. ఇలా వారి సంబంధం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశంతో ముడిపడుతుంది. వీరి వివాహం షా గారితో జరిగింది. వీరి వంశంలో వఖార్ షా గారి తాతా గారు సయ్యద్ డాక్టర్ జహూర్ షా గారు రిటైర్ మెంట్ తరువాత జీవితాన్ని అంకితం చేశారు. ఖిలాఫతే సాలిసా కాలంలో ఫజి జమాఅత్‌లో కొన్ని సంవత్సరాల పాటు ముబల్లిఘ్‌గా కొనసాగారు. ఆ తరువాత రబ్వాలో సేవలందించారు. జమాఅత్‌తో మరియు ఖిలాఫత్‌తో విధేయతను కల్గినట్టు వంటి వంశం వారిది.

వీరి శ్రీమతి షాజియా ఖాన్ ఇలా తెలిపారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహు రాబేహ్ రహ్మ గారు వివాహం సంబంధం కోసం దుఆలు చేయమని సూచించారు. నేను దుఆలు చేసిన తరువాత అంగీకరించడంతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబెహ్ రహ్మగారు ఈ సంబంధాన్ని కుదిర్చినారు. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబెహ్ రహ్మగారు ఈ సంబంధాన్ని చూశారు. మరల ఇలా వ్రాసారు: వఖార్ గారితో 33 సంవత్సరాల సంసార జీవితంలో వారు నా వ్రేలును పట్టుకొని నన్ను నడిపించారు. ప్రతి అవసరాన్ని, ప్రతి ఆకాంక్షను నేరవేర్చారు. సాటి లేని తండ్రి. తన కోసం ఎన్నడు ఏమి ఆలోచించలేదు. ఎంతో సాధారణముగా ఉండే వారు. వారికంటూ ఎలాంటి కోరికలు ఉండేవి కావు. ఒకవేళ ఏదైన ఉన్నా కూడ కుటుంబ సభ్యుల కోసం దానిని త్యాగం చేసేవారు. మరల ఇలా తెలిపారు. నాకు అత్యంత అందమైన రోజు ఏదనగా, వారు ఒకరితో ఎంతో గర్వముగా నేను మస్జిద్‌కు వెళ్ళుచున్నాను. నా వాగ్దానాన్ని గుర్తుచేసుకుంటాను. ఆ వాగ్దానాన్ని నెరవేర్చడం కంటే ముఖ్యమైనది నాకంటూ ఏమియు లేదు. దానిని నెరవేర్చడం కోసం అన్నింటిని త్యాగం చేయడానికి సిద్ధముగా ఉంటాను అని తెలిపిన రోజు. వారు కేవలం మాటలతో సరిపెట్టలేదు. నేను వారిని చూశాను, వారి గురించి నాకు తెలుసుకూడ. ఒక కఠినమైన పరీక్ష సమయం వచ్చినప్పుడు వారు కేవలం తమ వాగ్దానాన్ని నెరవేర్చుటకే ప్రాధాన్యత నిచ్చారు. ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతను ఇచ్చారు. దానిని నెరవేర్చారు. పూర్తి చేశారు. ఏ బంధుత్వాన్ని అందుకు లెక్కచేయలేదు. ఖిలాఫత్ పట్ల గల విధేయత నుండి ఎన్నడు ఒక్క అడుగుకూడ బయట పెట్టలేదు.

వారికి అర్థం కాని విషయాలలో కూడ వారు విధేయతను ప్రదర్శించేవారు. పైగా విధేయతను ప్రదర్శించడమే మన పని అని అనేవారు. ఎంతో కృతజ్ఞత భావం గలవారు. మరల ఇలా తెలిపారు. అనుక్షణం నన్ను కూడ వీటిని ఆచరించమని సూచించేవారు. ఆర్థిక త్యాగాలలో ఎన్నడు ఆలసత్వం ప్రదర్శించలేదు. వారి కుమారుడు అజీజం సయ్యద్ ఆదిల్ ప్రస్తుతం మురబ్బి సిల్‌సిలాగా కొనసాగుచున్నారు. జామిఅ అహ్మదియ్య కెనడా నుండి వారు షాహిద్ డిగ్రిని పొందారు. వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మా తండ్రి గారు ఒక స్వచ్ఛమైన వ్యక్తిత్వం గలవారు. ఎన్నడు కూడ తమను గూర్చి ఆలోచించు కోలేదు. ఎల్లప్పుడు పిల్లలందరి కోసం, మా తల్లి గారి అవసరాలను తీర్చుటకు ప్రయత్నించేవారు. విలువైన ఏ వస్తువును తన కోసం కొనుగోలు చేసేవారు కాదు. తమ కోసం కూడ ఖర్చు చేసుకోమ్మని పదే పదే వారికి గుర్తు చేసేవారము. మురబ్బీలు మరియు జమాఅత్ వ్యవస్థను చాలా గౌరవించేవారు. వారి మామగారు మహ్మూద్ అహ్మద్ గారు వీరు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజిగారి కుమార్తే కుమారుడు. మరియు హజ్రత్ నవాబ్ ముబారక భేగం గారి కుమారుడి కుమారుడు. ఇలా వ్రాసారు. వఖార్ అనగా వారి అల్లుడు ఎంతో సంతోషంగా, ఆతిథ్య స్వభావంగల వ్యక్తులు. మరల ఇలా వ్రాసారు. నేను ఎన్నడు కూడ వారి నోసటిపై బాధతో కూడిన చిహ్నలను చూడలేదు. ఎంత మంది అతిథులు వచ్చినా కూడ, ఏమైన కూడ, వారికి ఏమి జరిగిన కూడ ఎలాంటి ఆందోళన కనిపించేది కాదు. మరల ఇలా అన్నారు. నాకు గుర్తున్న విషయమేమనగా, ప్రారంభంలో తన కుమారుడైన ఆదిల్ అశ్రద్ధ చూపడం వలన అతనిని పదే పదే నచ్చజెప్పేవారు. కాని ఆదిల్ జీవితాన్ని అంకితం చేసిన తరువాత వఖార్ తన వైఖరిని మార్చుకున్నారు. ఈ బాలుడే తనకు అత్యంత ప్రియమైన వ్యక్తిగా మారాడు. అతనిని చాలా గౌరవించేవారు. అభిమానించేవారు.

అబూ జహనీ జమాఅత్ యొక్క మాజి అమీర్ మునీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసారు: వఖార్ గారు అబూజహనిలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగ సమయంలో కుటుంబంతో పాటు అక్కడే ఉన్నారు. ఆ సమయంలో వారితో నాకు కుటుంబ పరమైన అనుబంధం ఏర్పడింది. వారు చాలా ప్రావీణ్యత గలవారు. బ్యాంక్‌లో పని చేసేవారు. సాధారణ మనస్థత్వం, అందరిని కలవడం వారి ప్రత్యేక లక్షణం. జమాఅత్‌తో మరియు వ్యవస్థతో చాలా అనుబంధంతో ఉండేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలను కల్గిఉండేవారు. మరల ఇలా తెలిపారు. అమెరికా వెళ్ళే వరకు వారు తమ ఇంటిని జమాఅత్ కొరకు ఎంతో సంతోషముగా ఇచ్చేవారు. జుమా మరియు సమావేశాలు అక్కడే జరిగేవి. జమాఅత్ యొక్క ఇంటర్నల్ ఆడిటర్ గా కూడ కొనసాగు భాగ్యము వారికి లభించినది. అదే విధముగా సయ్యద్ హాషిమ్ అక్బర్ గారు ఇలా వ్రాసారు: నేను కూడ వారితో పని చేశాను. ఎప్పుడు కలవిడిగా ఉండేవారు. సేవాధృక్పథం ఉండేది. అల్లాహ్ తాలా మృతున్ని కరుణించుగాక!, వారి పిల్లలకు వారి సద్గుణాలను అలవర్చుగాక!. వారి దుఆలు వారి పిల్లల పక్షంలో స్వీకరించుగాక!. నమాజ్ తరువాత వీరందరి జనాజను చదివిస్తాను. ఇన్షా అల్లాహ్.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(గత సంచిక తరువాత)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు, జమాఅత్ వివిధ పత్రికల పఠనపు ప్రాముఖ్యత**

సభ్యులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ భవిష్యవాణికి ప్రతిరూపం కావాలంటే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పుస్తకములను తప్పక పఠించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పుస్తకముల ద్వారనే మనము విద్య, విజ్ఞానము పొందగలము. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి.

"మన జమాఅత్ ధార్మిక విద్యలో ప్రత్యేక శ్రద్ధ చూపవలెను.....మా ఉద్దేశమేమనగా వారు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు, ప్రవక్త సల్లం హదీసులు, మా రచనల గురించి గ్రహించవలెను. పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు, వాస్తవములను తెలుసుకోవలెను. తద్వారా ఎవరైనా వ్యతిరేకులు విమర్శించినచో అతడికి మంచిగా సమాధానము ఇవ్వవచ్చును. ఒకసారి పరీక్ష తీసుకోవాలని ప్రతిపాదన వచ్చెను. అది అనివార్యమే. ఇందుకు తప్పక ఏర్పాట్లు చేయవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 5 పుట 212)

గౌ॥ శ్రోతలారా! జమాఅత్‌లో ఉపశాఖల ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పుస్తకములను పాఠ్యాంశముగా చేర్చి దాని పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనల పఠన అనే పథకములో సంపూర్ణ రీతిలో పాల్గొనవలెను.

వారు (అ) ఒక చోట ఇట్లు వ్రాశారు. "మిత్రులందరు తప్పకుండా మా పుస్తకములను కనీసం ఒక్కసారైనా తప్పక పఠించవలెను. ఎందుకనగా విద్య ఒక శక్తి. శక్తి ద్వారా ధైర్యము కలుగుతుంది. విద్యలేని వ్యక్తి వ్యతిరేకుని ప్రశ్నను ఎదుర్కోలేక ఆందోళనకు గురగుతాడు."

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 361)

ఇంకా వారిట్లనిరి. "మా పుస్తకములను కనీసం మూడు సార్లు చదవని వ్యక్తిలో ఒక రకమైన గర్వము వుండును" (సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 2 పుట 365)

ఇంకా వారిట్లనిరి. "దేవుని అవతారుని, ప్రవక్త మాటలను శ్రద్ధగా వినని వారు, అతని రచనలను శ్రద్ధగా చదవని వాడు కూడ గర్వములో నుండి ఒక భాగము పొందినట్లే. కావున గర్వములోని ఏ ఒక్క భాగము కూడ మీలో వుండకూడదని మీరు ప్రయత్నించండి. తద్వారా మీరు మీ కుటుంబ సభ్యులతో పాటు మోక్షము పొందుతారు. లేనిచో మీరు నాశనమైపోతారు."

(నుజూలుల్ మసీహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 18 పుట 403)

వారిట్లు తెలిపిరి. "మా పుస్తకములను చదవని వారి విశ్వాసము గురించి నాకు సందేహము గలదు." (సీరతుల్ మహ్దీ సంపుటి 2 పుట 78, కథనము 407)

గౌ॥ సభికులారా! మన విశ్వాసమును రక్షించుకొనుట, విశ్వాసములను సంస్కరించుకొనుట, అన్ని రకాల ఆధ్యాత్మిక ప్రగతి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములతో ముడిపడి వున్నది. విశ్వాసమును తోక చుక్క నుండి తీసుకొచ్చిన పారసీక పురుషులు వీరే, తమ రచనలు, బోధనలు, పవిత్ర శక్తితో విశ్వాసమును హృదయముల సౌందర్యముగా మార్చి వేసెను. సజీవ దేవుని ధనము ప్రసాదించి ఇదే ప్రపంచములో స్వర్గ జీవితము బహుకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల ప్రాముఖ్యత వలన సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్‌లో 10 ప్రాంతీయ భాషల డెస్కులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల అనువాదము హింది, పంజాబీ, మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, బంగ్ల, ఆసామీ అనగా మొత్తం పది భాషలలో శరవేగంగా చేయబడుతుంది. హిందీలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 65 పుస్తకములు ముద్రించబడినవి. సభా ప్రాంగణము ప్రక్కనే నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ ద్వారా పుస్తక శిబిరం ఏర్పాటు చేయనైనది. అక్కడి నుండి ఈ పుస్తకములను పొందవచ్చును. ఈ అనువాదములు జమాఅత్ వెబ్ సైట్ అల్ఇస్లాంలో కూడ అప్‌లోడ్ చేయబడినవి. జమాఅత్ వెబ్‌సైట్ ద్వారా సభ్యులు ఈ పుస్తకములను పఠించవచ్చును. ఇవి ఐదవ ఖిలాఫత్ శుభములు. హుజూరె అన్వర్ ప్రత్యేక శ్రద్ధ, అనుగ్రహము, నాయకత్వములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధ్యాత్మిక నిధులు ప్రాంతీయ భాషల అనువాదము ఇంట్లో కూర్చొని వుండగానే ఇంటర్నెట్ ద్వారా అందుబాటులో వున్నాయి. ఇప్పుడు మనము తప్పక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించవలసి వున్నది. ప్రతి రోజు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠిస్తామని ఈ పవిత్ర సభ నుండి ప్రతిజ్ఞ చేసి లేవండి. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించు గాక! ఆమీన్.

సభికులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఏ ఆధ్యాత్మిక నిధులను ప్రపంచానికి పంచి పెట్టారో వాటిని ముందుకు సాగించుటకు అల్లాహ్ తఆలా జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. ప్రవక్తుత్వ జ్యోతి నుండే ఖిలాఫత్ కాంతి వెలువడుతుంది. ఖిలాఫత్ దీపము కూడ ప్రవక్తుత్వము వలె భేదరహితంగా ప్రతి ఒక్కరిని ప్రకాశించును. ఖిలాఫత్ ఒక సురక్షితమైన కోట. అది అన్ని రకాల షైతానీ, దాజ్జీలీ దాడుల నుండి మనందరిని రక్షిస్తుంది. గౌరవనీయ ఖలీఫాలు దైవ కాంతితో చూస్తారు. సమయానుకూలంగా దైవ అనుమతితో జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసములు వెల్లడిస్తారు. ఆయా ఆదేశములను ఎంతో శ్రద్ధగా వినుట మన సంస్కరణ, పవిత్రత కొరకు చాలా ముఖ్యము. సందేశహరుని మాట వినడం అనివార్యమైనట్లే వారి తర్వాత ఖలీఫా ఉపదేశములను వినుట, వాటి కొరకు తమ సంచులను తెరిచి పరచుకొనుట ఆధ్యాత్మిక జీవిత మనుగడకు అనివార్యము. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

అనగా ఓ విశ్వాసులారా! మిమ్ము బ్రతికించుటకు పిలుచునపుడు మీరు అల్లాహ్‌ను అతని ప్రవక్త సందేశమును వినుడు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ విషయము గురించి ఇట్లు తెలిపిరి.

"మీ చెవులలో అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పిలుపు పడినప్పుడు తక్షణమే అంగీకరిస్తు దానిని ఆచరించుటకు పరుగెత్తుట మీ కర్తవ్యము. ఇందులోనే మీ ప్రగతి రహస్యము దాగి వున్నది. వాస్తవానికి మానవుడు నమాజు చదువుతున్నను దైవ ప్రవక్త పిలుపు వినబడినప్పుడు నమాజ్ విడిచిపెట్టి సమాధానము ఇవ్వవలెను....ఈ ఆదేశము స్థాయిని బట్టి దైవ ప్రవక్త ఉత్తరాధికారికి కూడ వర్తించును. అతని పిలుపుపై కూడ హాజరగుట అనివార్యము."

(తఫ్సీరె కబీర్ సంపుటి 6 పుట 408–409)

గౌ॥ శ్రోతలారా! గౌరవనీయ ఖలీఫాలు అల్లాహ్ వైపు పిలుస్తారు. ఈ ఆకాశ పిలుపు విజ్ఞానములు, విద్యల సంకలనము. అది నిరూపమానమైనది. ఈ విషయమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి.

"నేడు ప్రపంచ పటంలో నాకు తప్ప మరెవరికి పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానము నొసంగబడలేదు. అల్లాహ్ తఆలా నాకు పవిత్ర ఖుర్ఆన్ జ్ఞానము ప్రసాదించెను. ఈ కాలములో పవిత్ర ఖుర్ఆన్ నేర్పుటకు అల్లాహ్ తఆలా నన్ను ప్రపంచానికి ఉపాధ్యాయునిగా నియమించెను."

(అల్ మౌవూద్ : పుట 210–211)

గౌ॥ శ్రోతలారా! ముస్లిహ్ మైవూద్ (రజి) రచనల సంకలనము అన్వారుల్ ఉలూమ్ సంపుటిలు, జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసములు, తఫ్సీరె సఘీర్, తఫ్సీరె కబీర్‌తో పాటు వారి ఇతర రచనల మహిమలు సాటి లేని విధంగా జ్ఞానములు, రహస్యములలో వారికి ఎవరు సాటిలేరని గట్టి సాక్ష్యము. ఖలీఫాల పుస్తకములు దైవ సహాయము, ప్రోద్బలముతో రచించబడుతాయి. వాటిలో ఒక అయస్కాంత శక్తి వుంటుంది. సత్యస్వభావికులను అవి తమ వైపు ఆకర్షించును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె గొప్ప పుస్తకములు నేటి కాలములోని వివిధ విద్యా, తత్వపు అనుమానాలకు ధీటైన సమాధానములను అందించును. ప్రత్యేకంగా వారి పుస్తకము 'దైవవాణి, వివేకము, విద్య, సత్యము' నేటి శాస్త్రీయ యుగంలో అవిశ్వాస, నాస్తికమును ఎదురించుటకు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 24 MAR 2022 Issue No. 12.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఖడ్గము వలె ఉపయోగపడుతుంది. ఇదే విధంగా హుజూర్ (రహ్మ) గారి పుస్తకము 'ప్రస్తుత కాల సమస్యలు, వాటి పరిష్కారము' కూడ నేటి ఆధునిక సమస్యలకు చక్కటి పరిష్కారములు చూపుటకు ఒక అద్భుత వివరణతో కూడిన పుస్తకము. ఇందులో ఆధునిక కాల సమస్యలకు సరిపడునన్ని సమాధానములు వున్నాయి. ఇదే విధంగా సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ పుస్తకము 'ప్రపంచ సంక్షోభము–శాంతి మార్గము' మానత్వము పట్ల సానుభూతి మనోభావాలను వ్యక్తపరచును. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యములో ఈ పుస్తక ప్రాముఖ్యత మరింత పెరుగుతుంది. శాంతి స్థాపన నిమిత్తం హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వెల్లడించిన ప్రసంగములు, ఉత్తరములు ఇందులో గలవు. ఈ ప్రసంగములు ప్రపంచమంతటా ప్రశంసల జల్లులు అందుకుంటున్నది. తద్వారా ప్రపంచము వారిని శాంతి దూతగా అభివర్ణిస్తుంది. కనుక ఇస్లాం శాంతియుత బోధనలు, శాంతి స్థాపనకు అవసరమైన మూలు సూత్రములు, మత సామరస్యము, మానవ సమానతలు, న్యాయము, నీతి, దేవుని హక్కులు, ప్రజల హక్కుల పద్ధతులను తెలుసుకొనుటకు ఇస్లాంకు సరియైన రీతిలో ప్రాతినిథ్యము వహించుటకు హుజూరె అన్వర్ ఈ పుస్తకమును పఠించుట చాలా ముఖ్యము. ప్రత్యేకంగా మన నవయువకులు దీనిని విధిగా పఠించవలెను. శాంతి స్థాపన కొరకు సయ్యద్నా హుజూరె అన్వర్ గారి ప్రయత్నములను అందరికి తెలియజేయవలెను. తద్వారా ప్రపంచము వినాశనము నుండి రక్షించబడును. ఒక పాద్రీ అభిప్రాయాలను తెలుపుతు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ప్రెస్ బిటేరియన్ చర్చి పాద్రి పీస్ సింపోజియమ్ విని ఇట్లు అభిప్రాయపడిరి. నేడు ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఉపన్యాసముతో నేను చాలా ప్రభావితమైనాను. ఎందుకనగా ఈ సందేశము శాంతి, ప్రేమ, ఆశతో కూడిన సందేశము. ఇది కులమతాలు, ప్రాంతాలు, కాలాలకతీతమైనది. ఇది మొత్తం ప్రపంచానికి వర్తించును. ఈ ఉపన్యాసమునకు ఒక ప్రత్యేకత గలదు. ఎందుకనగా ప్రపంచములో చాలా అపోహలు, భయాందోళనలు వ్యాపించి వున్నాయి. కాని నేటి సందేశములో స్పష్టము చేయబడిన విషయమేమనగా మన మధ్య ఏకాభిప్రాయములు అధికముగా వున్నాయి, విభేదాలు తక్కువున్నాయి. ఇదొక పెద్ద శుభవార్త. ప్రజలు దీనిని వినవలెను. (ఖుత్బా జుమా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దివి:18 నవంబర్ 2016 సరియగు 18 నబువ్వత్ 1395 హిజ్రి షంసీ మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మాడ్రన్)

గౌ॥ శ్రోతలారా! ఈ పుస్తకము ఈ కాలములో శాంతి, సుఖమునందించు సందేశము. దీనిని విని ఆచరించిన వ్యక్తి శాంతి, రక్షణ కోటలో సురక్షితంగా వుండును. అతను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ పద్యమునకు దర్పణమగును.

**అది ముమ్మాటికి అగ్నియే. కాని మహిమలు గల దేవుణ్ణి**
**ప్రేమించే ప్రతి ఒక్కరు అగ్ని నుండి రక్షించబడుదురు.**

ఇలాగే హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రతిష్టాత్మక జుమా ప్రసంగములతో కూడిన 'ప్రవక్త ఆదర్శము, చిత్రపటముల వాస్తవము' అను పుస్తకము కూడ ప్రస్తుత కాలములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము, మర్యాద, ఇస్లాం శాంతి, సంరక్షణ బోధనలను నిజమైన రీతిలో వ్యక్తపరచును. ఈ కాలములో వ్యతిరేకులు దాయసాగరులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును మసకబార్చుటకు నీచమైన కృషి చేస్తున్నారు. పైగా ముస్లిముల తీవ్రవాద చర్యల వలన ఇస్లాం వ్యతిరేకులకు ఇస్లాంకు విరుద్ధంగా ప్రచారము చేయుటకు అవకాశము లభిస్తుంది. హుజూర్ గారి ఈ పుస్తకము ఇస్లాం వ్యతిరేకులను మాట్లాడకుండా చేస్తుంది. మహా ప్రవక్త సల్లం అభిమానులకు మనశ్శాంతి అందిస్తుంది. ఇదే విధంగా హుజూర్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) బైఅత్ వాస్తవికతను అర్థము చేసుకొనుటకు 10 బైఅత్ నిబంధనలను పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆదేశముల ఆధారంగా వివరణాత్మకంగా జుమా ఖుత్బాలు ప్రసంగించారు. అవి "బైఅత్ నిబంధనలు–మన బాధ్యతలు' అనే పేరుతో పుస్తక రూపంలో ప్రచురించబడినవి. ఈ పుస్తకమును పఠించుట కూడ చాలా ముఖ్యము. నేడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ దివ్య జ్యోతి, ప్రత్యేక దైవ కాంతితో కాలానుగుణంగా జుమా ప్రసంగాలు, ఇతర ఉపన్యాసములు చేస్తున్నారు. ఇది ఆకాశ పిలుపు. దీని వైపు శ్రద్ధ వహించుటలోనే ప్రపంచమునకు నిజమైన మోక్షము లభించును. ఇదే మన ప్రగతి, సంస్కరణకు మెట్లు, కారణమగును. హుజూరె అన్వర్ అద్భుత జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసముల గురించి మేధావుల అభిప్రాయములు గలవు. ప్రజలు ఎంత శ్రద్ధతో లీనమై వారి జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసములను వింటున్నారో తమ తమ స్థోమత, అవసరమును బట్టి మార్గదర్శనము పొందుతున్నట్లు మనము స్వయంగా చూస్తున్నాము. హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఎంతో శ్రమటోడ్చి జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసములను సిద్ధము చేస్తారు. ఈ జుమా ప్రసంగములు దైవ సంజ్ఞల మేరకు సమయానుకూలంగా ప్రియమైన హుజూర్ సిద్ధము చేస్తారు. అనంతరం జమాఅత్‌కు వినిపిస్తారు. హుజూర్ ఇట్లనిరి. ఒక్కోసారి గురువారము రాత్రికి ఫలానా అంశము గురించి ఖుత్బా ఇవ్వవలెనని అల్లాహ్ తఆలా నా మనసులో ఆలోచన కల్పిస్తాడు. కావున దాని ప్రకారము సన్నాహాలు మొదలు పెడతాను. ప్రస్తుతం మన ప్రియతమ నాయకులు బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల సద్గుణములు, స్థాయి అంతస్తులను ప్రస్తావిస్తున్నారు. 'బదర్ సంఘటనను మరచిపోవద్దు' అని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు దైవవాణి కూడ అందెను. అప్పుడు ఈ విషయము నాకు తెలియదు. బద్రీ అనుచరుల ప్రస్తావన చేయాలని అల్లాహ్ తఆలా నా మనసులో ఆలోచన కలిగించెను. తద్వారా వారి చరిత్ర కూడ ఒక చోట ప్రోగు చేయబడును. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) దివ్యవాణి లేక దివ్య స్వప్నమని తర్వాత ఎవరో హుజూర్‌కు వ్రాసిరి.

గౌ॥ సభికులారా! ఈ విషయములన్నియు మనకు సూచిస్తున్నవేమనగా మనము ఎంతో శ్రద్ధతో మన ప్రియతమ నాయకుని రచనలను వినవలెను, చదవవలెను, వాటిని తమ జీవిత భాగములుగా చేసుకొనుటకు ప్రయత్నించవలెను. ఖిలాఫత్ మనకు లభించిన ఒక గొప్ప వరము. ప్రపంచములో మరెవరికి ఇది లభించలేదు. ఈ వరమును పొందుటకు ప్రజలు అల్లాడుతున్నారు, కృషి చేస్తున్నారు. కాని అల్లాహ్ తఆలా ఈ దైవ బహుమానమును హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జమాఅత్‌కు కేటాయించెను. దీనితోనే ప్రపంచ సుఖ శాంతులు ముడిపడి వున్నాయి. వీరి రచనలను మాత్రమే విని, చదివి స్వచ్ఛమైన శాంతి, సంతృప్తి, ఆధ్యాత్మిక ప్రగతి ప్రమాణాలను పొందవచ్చును. వర్తమాన ఖలీఫా పిలుపుతోనే మన సంస్కరణ, పవిత్రత సాధ్యమగును. ఈ విషయమును సూచిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి.

"అల్లాహ్ తఆలా జమాఅత్ సంస్కరణ బాధ్యతను ఏ వ్యక్తికి అప్పగిస్తాడో అతనికి శక్తిని ప్రసాదిస్తాడు. అది హృదయములను శుద్ధి చేయును. అతని మాటలలో ఒక ప్రభావముంటుంది. అది ఇతరుల మాటలలో వుండజాలదు." (అల్ ఫజల్ 2 డిసెంబర్ 1942–అల్ ఫజల్ దినపత్రిక రబ్వా పుట 3, దివి:3 సెప్టెంబర్ 2001)

అల్లాహ్ తఆలా మనందరిని ఖిలాఫత్‌తో జోడించి వుంచుగాక! దైవ జ్ఞానముతో నిండి వున్న అహ్మదియ్యహ్ ఖలీఫాల రచనలు, జుమా ప్రసంగములు, ఇతర ఉపన్యాసములను వినుటకు, చదువుటకు, వాటిని ఆచరించుటకు అనుగ్రహించు గాక!

సభికులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సందేశమును ప్రపంచ నలుమూలలకు చేర్చుటలో జమాఅత్ పత్రికలు కీలక భూమిక పోషించాయి. ఆయా పత్రికల వలన లక్షలాది మంది వారి (అ) సత్యమును అంగీకరించి వారి అభిమానులుగా మారిరి. అందుకే జమాఅత్ రెండు పత్రికలను అనగా అల్ హకమ్, అల్ బదర్‌ను వారు తమ రెండు చేతులుగా అభివర్ణించారు. రీవ్యూ ఆఫ్ రిలీజియన్స్, తష్‌హీజుల్ అజ్‌హాన్‌ను జారీ చేసి జమాఅత్‌లో పత్రికల కలము ఆయుధముల కర్మాగారమును స్థాపించిరి. ఈ ఆయుధములు వాస్తవానికి ఆకాశ ఆయుధములు. ఇవి వారికి ఇస్లాం ప్రచారము, ఇస్లాం రక్షణకు అందించబడినవి. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. సువార్తవాణి ద్వారా నా నోట ఇట్లు పలికించబడెను. "**ఓ నా మిత్రులారా! చూడండి! పత్రిక ముద్రించబడెను**" (బదర్ సంపుటి 2 నంబర్ 7 దివి: 16 ఫిబ్రవరి 1906)

తదుపరి సంచికలో

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz